ప్రజాశక్తి

శుక్రవారం 23 ఆగష్టు 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

త్వరలోనే ఎయిర్‌పోర్టు కల సాకారం

- మౌలిక సదుపాయాల విస్తరణతో అభివృద్ధి సాధ్యం
- సమీక్షా సమావేశంలో ఒంగోలు ఎంపీ మాగుంట వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎయిర్‌పోర్టులు, పోర్టులు వంటి మౌలిక సదుపాయాల విస్తరణతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే అడ్డంకులను అధిగమించి ఒంగోలు వాసుల ఎయిర్‌పోర్ట్ కలను సాకారం చేస్తామన్నారు. ఒంగోలులో ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణపై ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో గురువారం సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎంపీతో పాటు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట మాట్లాడుతూ తాను 2004లోనే ఒంగోలులో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదించానని తెలిపారు. ఒంగోలు ప్రాంతానికి ఎయిర్ పోర్ట్ చాలా అవసరమన్నారు. ఈ ప్రాంతంలో గ్రానైట్ ఆక్వా, పొగాకు పరిశ్రమలు ఉన్నాయన్నారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సంబంధించి కొత్తపట్నం మండల పరిధిలోని అల్లూరు, ఆలూరు ప్రాంతాలలో భూమిని కూడా గుర్తించటం జరిగిందన్నారు. కారణాంతరాలతో అప్పట్లో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం సాధ్యం కాలేదన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ▶ 2లో

గ్రామాల సుస్థిరాభివృద్ధి కోసం..

- నేడు జిల్లావ్యాప్తంగా 'స్వర్ణ గ్రామ పంచాయతీ' సభలు
- నాలుగు అంశాలపై ప్రత్యేక దృష్టి
- ప్రతి పంచాయతీకి ప్రత్యేక అధికారి నియామకం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గ్రామాల సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా శుక్రవారం జిల్లాలోని 458 గ్రామ పంచాయతీల్లో స్వర్ణ గ్రామ పంచాయతీ పేరుతో గ్రామసభలు జరగనున్నాయి. ఇందుకోసం ప్రతి పంచాయతీకి ప్రత్యేక అధికారిని నియమించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనుల అమలు గురించిన అజెండాతో పాటు మరో నాలుగు అంశాలపై ఈ గ్రామసభలు జరగనున్నాయి.

మొదటి అంశంగా గ్రామంలో ఉన్న నివాసాల ప్రాతిపదికన ప్రతి ఇంటికీ కనీస సౌకర్యాల కల్పన కింద విద్యుత్ సౌకర్యం, మంచినీటి కుళాయి, మరుగుదొడ్డి, వంటగ్యాస్ ఉందా అనే అంశాలపై దృష్టి పెట్టనున్నారు. రెండో అంశంగా ప్రతి గ్రామంలో ప్రాథమిక సౌకర్యాల కల్పనలో మంచినీటి పథకం, మురుగు కాల్వలు, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు, ఘన వ్యర్థాల నిర్వహణ (సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) గురించి చర్చించనున్నారు. మూడో అంశంగా గ్రామ పంచాయితీల్లో అంతర్గత రోడ్లు, పంచాయతీల లింక్ రోడ్లు, గ్రామం నుంచి మండల కేంద్రాల రహదారులపై దృష్టి పెట్టనున్నారు. నాలుగో అంశంగా గ్రామాభివృద్ధి లక్ష్యాల కోసం తాగునీటి చెరువులు, సాగునీటికి సంబంధించిన అంశాలు, వ్యవసాయాభివృద్ధి, ఉద్యానవనాలు, పశుగణాభివృద్ధికి తీసుకోవలసి చర్యల గురించి గ్రామ సభల్లో చర్చించి తదనుగుణంగా చర్యలు తీసుకోనున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల సుస్థిరాభివద్ధి లక్ష్యంగా జరుగనున్న ఈ గ్రామసభలను రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగింది. ఈ సభల్లో అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా పాల్గొంటున్నారు.

జిల్లాలో ప్రతి ఏటా ఉపాధి హామీ కూలీల అవసరాల మేరకు పనులు లభించిన పరిస్థితి లేకపోయింది. జిల్లాలోని 25 మండలాల్లోని 458 పంచాయతీల్లో 2,58,369 మందికి జాబ్‌కార్డులు ఇచ్చారు. ఇందులో మహిళా జాబ్ కార్డుదారులు 1,36,762 మంది ఉన్నారు. మూడేళ్ళ క్రితమే జిల్లాలో కోటి పనిదినాలు కల్పించే దిశగా పనులు చేపడుతున్నట్లు చెప్పారు. కానీ నేటికీ ఆ దిశగా పనుల కల్పన జరిగిన పరిస్థితి లేదు. ఈ ఏడాది కూడా 74,26,878 పనిదినాల కల్పన లక్ష్యంగా నిర్ణయించారు. కానీ 52 లక్షల పనిదినాల మేర కల్పించారు. కాగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అదనంగా 6.50 కోట్ల పనిదినాలు కేటాయించింది. దీంతో ఉపాధి హామీ కూలీలకు మరిన్ని ఎక్కువ రోజులు ఉపాధి లభించనుంది. పెరిగిన పనిదినాల వల్ల జిల్లాలో ఉపాధి హామీ పథకంలో పనిచేసే లక్షల కుటుంబాలకు అదనంగా లబ్ధి చేకూరనుంది.

రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వుల మేరకు జిల్లా అధికారులు స్వర్ణ గ్రామసభల నిర్వహణపై కసరత్తు జరిపారు. గ్రామ పంచాయతీల్లో జరిగే గ్రామసభలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సమీక్షించి ▶ 3లో

కౌలు రైతు ఆత్మహత్య

- పురుగుల మందు తాగి

ప్రజాశక్తి-రాచర్ల

పొలంలోనే కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన రాచర్ల మండలంలోని ఆరవీటికోటలో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దూదేకుల ఖాసింవలి(36) ఆరవీటికోట గ్రామ ఇలాకాలో కొంత పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయంలో నష్టాలు రావడంతో అప్పుల్లో కూరుకుపోయాడు. అప్పులు తీరే మార్గం లేక మనస్తాపంతో పొలంలోనే పురుగులమందు తాగి.. ఆత్మహత్య చేసుకున్నాడు. ఈయనకు భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. రాచర్ల ఏఎస్సై ఆదిశేషయ్య, పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పకడ్బందీగా ఉచిత ఇసుక అమలు

- పొరుగు జిల్లాల నుంచి ఇసుక పంపిణీకి కృషి
- అనధికారికంగా తవ్వినా, రవాణా చేసిన కఠినచర్యలు
- ప్రెస్‌మీట్‌లో కలెక్టర్ తమీమ్‌అన్సారియా వెల్లడి

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఉచిత ఇసుక విధానాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఏ. తమీమ్‌అన్సారియా అన్నారు. ప్రకాశం భవనంలో గురువారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్‌తో కలసి జిల్లాలో ఉచిత ఇసుక పంపిణీని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 11వ తేదీన కొత్త ఉచిత ఇసుక విధానం వస్తుందని, అప్పటి వరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉచిత ఇసుక పంపిణీకి ఏర్పాట్లు చేశామన్నారు. ప్రస్తుతం జిల్లాలో మూడు స్టాక్ పాయింట్ల ద్వారా ఇసుక పంపిణీ జరుగుతుందని, జిల్లాలో 4 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని తెలిపారు. అవసరమైన పక్షంలో పొరుగు జిల్లాల నుంచి ఇసుక పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక కావాల్సిన వారు స్టాక్ పాయింట్ సమీపంలోని సచివాలయంలో ఇసుక బుక్ చేసుకోవాలన్నారు. ఇసుక లోడింగ్, రవాణాకు సంబంధించి ఒక ఇన్ వాయిస్ ఇస్తామని, లోడింగ్ కు సంబంధించి నిర్దేశించిన సమయానికి మాత్రమే వాహనాలు స్టాక్ పాయింట్ వద్దకు రావాలన్నారు. రవాణాకు సంబంధించి ట్రాక్టర్లు, లారీలకు వాటి కేటగిరి వారీగా నిర్దిష్ట చార్జీలను నిర్ధారించామన్నారు. 10 కిలోమీటర్ల లోపు 10 టన్నుల ఇసుకను రవాణా చేసే వాహనానికి రూ.1600లు, 18 టన్నుల ఇసుకకు రూ.2900, 5 టన్నుల ఇసుకను రవాణా చేసే వాహనానికి రూ.1200, రవాణా ఛార్జీలు నిర్ణయించామన్నారు. 20 కిలోమీటర్ల లోపు 10 టన్నుల ఇసుకను రవాణా చేసే వాహనానికి రూ.2200, 18 టన్నుల ఇసుకకు రూ.3850, 21 టన్నుల ఇసుక రవాణా చేసే ▶ 2లో

29, 30 తేదీల్లో ఒంగోలులో రాష్ట్ర సమావేశాలు

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న వి.వెంకటేశ్వర్లు

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమావేశాలు ఒంగోలులో ఈ నెల 29, 30 తేదీ లలో నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు తెలియజేశారు. స్థానిక సుందరయ్య భవన్‌లో ప్రజా సంఘాల సమావేశం గురువారం జరిగింది. సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి 200 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ ఏ.విజయ్ రాఘవన్, ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న భూమి, వేతనాలు, ఉపాధి, సామాజిక సమస్యలు, నివాస ప్రాంతాల్లోని మౌలిక సౌకర్యాలు తదితర సమస్యల పరిష్కారం కోసం చేపట్టాల్సిన ఉద్యమాలపై ఈ సమావేశాల్లో చర్చిస్తామని తెలిపారు. వ్యవసాయ రంగంలో, గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ కాలంలో అనేక మార్పులు వస్తున్నాయని, వాటిపై సమగ్ర అధ్యయనం, ఆ రిపోర్టులపై ప్రధానంగా ఈ సమావేశాల్లో చర్చిస్తామని తెలిపారు. అనేక పోరాటాలతో సాధించుకున్న హక్కులు, చట్టాలను పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని, హక్కులు నిలబెట్టుకునేందుకు చేపట్టనున్న పోరాటాలు ఈ సమావేశాల్లో ప్రధాన ఎజెండా కానున్నాయని తెలిపారు. అసైన్డ్ భూములను అన్యాక్రాంతం కాకుండా అడ్డుకొనే 9/77 యాక్ట్‌ను గత ప్రభుత్వం తొలగించే చర్యలకు పాల్పడిందని, వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజాతంత్ర శక్తులు దాన్ని ▶ 2లో

పకడ్బందీగా ఉచిత ఇసుక అమలు

(మొదటిపేజీ తరువాయి)

వాహనానికి రూ.3850, 5 టన్నుల ఇసుక రవాణా చేసే వాహనానికి రూ.1900 గా రవాణా చార్జీలు నిర్ణయించామన్నారు. 30 కిలోమీటర్ల లోపు 10 టన్నుల ఇసుకను రవాణా చేసే వాహనానికి రూ.2500, 18 టన్నుల ఇసుకకు రూ.4950, 21 టన్నుల ఇసుక రవాణా చేసే వాహనానికి రూ.4950, 5 టన్నుల ఇసుక రవాణా చేసే వాహనానికి రూ.2400 రవాణా ఛార్జీలు నిర్ణయించామన్నారు. 30 నుంచి 50 కిలోమీటర్ల లోపు 10 టన్నుల ఇసుకను రవాణా చేసే వాహనానికి రూ.3300, 18 టన్నుల ఇసుకకు రూ.5350, 21 టన్నుల ఇసుక రవాణా చేసే వాహనానికి రూ. 4250లుగా రవాణా చార్జీలు నిర్ణయించామన్నారు. అనధికారికంగా ఇసుక తవ్వినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉచిత ఇసుక పంపిణీపై ప్రజలు ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నంబర్లు 1800 599 4599 లేదా 6281799518 అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉచిత ఇసుక విధానానికి తూట్లు పొడవడానికి ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వారిపై పీడీ యాక్ట్‌లో కేసులు నమోదు చేస్తామన్నారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, ఏఎస్‌పి(అడ్మిన్) కె.నాగేశ్వరరావు, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జగన్నాధరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

త్వరలోనే ఎయిర్‌పోర్టు కల సాకారం

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలో కొత్తగా ఏడు ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణంపై ప్రస్తావించారని, ఇందులో ఒంగోలు కూడా ఉందన్నారు. సంయుక్త కలెక్టర్ గతంలో ప్రతిపాదించిన 723 ఎకరాల భూమిని పరిశీలించటం జరిగిందన్నారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన అడ్డంకులను అధిగమించి ఒంగోలు వాసుల ఎయిర్‌పోర్ట్ కలను సాకారం చేస్తామన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ ఒంగోలు నగరానికి కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలోనే ఎయిర్‌పోర్ట్ నిర్మాణం అవసరమైన భూములు ఉన్నాయన్నారు. సమావేశంలో డిఆర్‌ఒ వి విశ్వేశ్వరరావు, ఒంగోలు ఆర్డీవో జివి సుబ్బారెడ్డి, కొత్తపట్నం తహశీల్దార్ పి మధుసూదనరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఒంగోలు రాష్ట్ర సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

అడ్డుకునే ప్రయత్నం చేశాయన్నారు. నేడు కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం భూముల విషయంలో గత ప్రభుత్వం అనుసరించిన వైఖరినే అనుసరించేలా కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు పెద్ద సంఖ్యలో అన్యాక్రాంతమయ్యాయని, వాటిని వెలికితీసి అర్హులైన పేదలకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని, లేకపోతే పేదల్ని సమీకరించి ఉద్యమిస్తారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ఈ సమావేశాల జయప్రదానికి వివిధ ప్రజాసంఘాలతో నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ రెండు రోజుల సమావేశాలు ఒంగోలు, సుందరయ్య భవన్‌లో జరుగుతాయని, 29వ తేదీ ఉదయం 9.30 గంటలకు ప్రారంభ సభ జరుగుతుందని తెలిపారు. సమావేశంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు సయ్యద్ హనీఫ్, చీకటి శ్రీనివాసరావు, జి.శ్రీనివాసులు, జి.రమేష్, బి.రఘురాం, వి.బాలకోటయ్య, టి.తిరుపతిరావు, పి.కల్పన, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కెజి.మస్తాన్, వెల్లంపల్లి ఆంజనేయులు, కె.వెంకటేశ్వర్లు, ఉబ్బా వెంకటేశ్వర్లు, తంబి శ్రీనివాసులు, సయ్యద్ హుస్సేన్, బి.వీరాస్వామి పాల్గొన్నారు.

కొలతల ప్రకారం పనులు చేయాలి

ప్రజాశక్తి-సిఎస్‌పురం

కొలతల ప్రకారం పనులు చేసి తగినంత వేతనం పొందాలని ఉపాధి హామీ పథకం ఏపీఓ టి వాక్యావతి కూలీలకు సూచించారు. మండలంలోని హనికాలపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పని ప్రదేశంలో కూలీలకు కొలతలు సక్రమంగా ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. కొలతల ప్రకారమే వేతనం లభిస్తుందని, పనికి తగిన వేతనం లభిస్తుందని తెలిపారు. బోగస్ మస్టర్లు వేస్తే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కూలీలు సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సిఎస్ పురం రానున్న మంత్రి స్వామి, కలెక్టర్

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం సిఎస్ పురంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కార్యాలయ అధికారులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు సిఎస్ పురంలో జరిగే ఉపాధి హామీ పథకం గ్రామసభలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కలెక్టర్ తమీమ్ అన్సారియాలు పాల్గొంటారని వారు తెలిపారు.

CHANGE OF SURNAME

I, RAJANI KUMARI UDAYAGIRI (Old Name) W/o. **VENKATARAO INKOLLU,** resident of D.No:6-133, Veerannapalem (v),Parchur(M)Pin-523169, A.P.BAPATLA (DT) I have changed my name as **RAJANI KUMARI INKOLLU** (New Name), W/o. **VENKATARAO INKOLLU,** Hereafter my name is known as **RAJANI KUMARI INKOLLU** (New Name), **W/o. VENKATARAO INKOLLU.**

మహారాజశ్రీ
DEPUTY REGISTRAR OF CHITS
ONGOLE
A.R.C. NO : 52/2024

CCKR. Chits &Finance (P) LTD.... Ongole (వాది తరుపున Asst Manager, Y Ramana Reddy) ..... వాది.

వర్సెస్

Daggumati sreenu & 2 Others .... ప్రతివాదులు

దావా సమన్లు

To

Opp1) Daggumati sreenu (age 48) S/O venkateswarlu,Milk Dairy Business, R/O Mynampadu (V), S.N padu, (Md) Prakasam District.

Opp2) Daggumati ankisetty, S/O venkateswarlu, S.G. Teacher M.P.PSchool,vagumadugu(v) K.K.mitta(MD), PRAKASAM (DT)

Opp3) Bandela Balaji S/O Anjaneyalu, Drivar staff NO 627722, A.P.S.R.T.C.Kanigiri Depot Kanigiri (Po & Md) Prakasam District

పై నంబరు దావా యందు నీకు CHIT REGISTRAR గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున CHIT REGISTRAR గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు . కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది :20-09-2024నకు వాయిదా అయి ఉన్నది కనుక ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా వచ్చి CHIT REGISTRAR గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియజేయవలెని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది

వాయిదా తేది : 20-09-2024

Order by
DEPUTY REGISTRAR OF CHITS
ONGOLE

జనరల్ నోటీసు
మహారాజశ్రీ ఫ్యామిలీ జిల్లా జడ్జి కోర్టులో,ఒంగోలు
F.C.O.P. 112/2024

మధ్య
సిరసాపల్లి నాగ రమామణి .....పిటీషనర్
మరియు
నిల్ ....రెస్పాండెంట్

ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, పై నంబరు పిటిషన్ లో మైనర్ అయినటువంటి ఆకుల అనీల్ కుమార్ గారి కుమార్తె ఆకుల హరిశ్రీ తల్లి ఆకుల @ సిరసాపల్లి నాగ నవ్య మరణానంతరం అమ్మమ్మ అయినటువంటి నాగ రమామణి దగ్గర ఉంటున్నారు. ఈ సందర్భంలో అమ్మమ్మ నాగ రమామణి మనవరాలు మైనరు అయినటువంటి హరిశ్రీకి గార్డియన్‌గా అనుమతి కోరుచూ పై నెంబరు పిటిషన్ ను పిటీషనరు ధాఖలు చేసి ఉన్నారు సదరు విషయమై ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ.02-09-2024న ఉదయం 10:30 నిమిషాలకు మీకు గల ఆక్షేపణలు పైకోర్టు వారి ఎదుట తెలుపుకోవలసిందిగా యావన్మందికి తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా తేదీ- 02-09-2024 ఇట్లు
తేది :22-09-2024 **అక్కరాజు నిర్మల్**
ఒంగోలు న్యాయవాది
9-1-7, గ్రౌండ్ ఫ్లోర్
శాంకరీ బిల్డింగ్, ఒంగోలు
సెల్ : 098485 46050

మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఐ.పి.నెం: 55/2023

గల్లా కుమార్ ...... పిటీషనర్
వర్సెస్
శాసనాల నాగరాజు వగైరాలు ..... రెస్పాండెంట్లు

టు,
ఆర్-7,
బొబ్బిలి భూపాల్, తండ్రి: రంగయ్య
కేరాఫ్: కటికి తిరుమల నారాయణ
తండ్రి: లక్ష్మినారాయణ, విశ్వనాధపురం గ్రామం త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని రెస్పాండెంట్లు పై పిటీషన్‌ను దాఖలు చేసినందున సదరు పిటీషన్‌లో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు వాయిదా 09-09-2024 తేదీన ఉన్నది. మీరు 09-09-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, లాయరు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేపరచడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 09-09-2024 ఇట్లు
మార్కాపురం **షేక్ షహనాజ్ బేగం,**
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ
DEPUTY REGISTRAR OF CHITS
ONGOLE
A.R.C. NO : 54/2024

CCKR. Chits &Finance (P) LTD.... Ongole (వాది తరుపున Asst Manager, Y Ramana Reddy) ..... వాది.

వర్సెస్

Cheduri Rajendra Prasad & 1 Others .... ప్రతివాదులు

దావా సమన్లు

To

Opp1) Cheduri Rajendra Prasad, S/O Devadanam, senior asst, O/O Divisional Engineer A.P.C.P.D.C.L, Tarlupadu road, Markapuram, (Md)Prakasam District.

Opp2) Onguri jyashnavi W/O Cheduri Rajendra Prasad R/O. P.J. colony, sravani mess lane, Markapuram (Po & MD) PRAKASAM(DT)

పై నంబరు దావా యందు నీకు CHIT REGISTRAR గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున CHIT REGISTRAR గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు . కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 20-09-2024 నకు వాయిదా అయి ఉన్నది కనుక ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా వచ్చి CHIT REGISTRAR గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియజేయవలెని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది

వాయిదా తేది :20-09-2024

Order by
DEPUTY REGISTRAR OF CHITS
ONGOLE

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు
IA NO : 189/2024
OS NO : 100/2014

శిఖాకొల్లి కోటేశ్వరరావు(డైడ్) అండ్ అదర్స్ ...పిటీషనర్స్
వర్సెస్
శిఖాకొల్లి శ్రీనివాసరావు (డైడ్) అండ్ అదర్స్ ...రెస్పాండెంట్లు

నోటీసు

To
R12) శిఖాకొల్లి వేణుగోపాల్,
తండ్రి (లేటు) రామలింగస్వామి,
దేవరపాలెం గ్రామం, చీమకుర్తి మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల పిటిషన్‌లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను జారీ కాబడి యుండలేదు కాన శ్రీయుత కోర్టు వారి ఆదేశాల మేరకు తెలియజేయునది ఏమనగా తేది :02-09-2024న ఉదయం 10.30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీల్ ద్వారా గాని పై తెలిపిన కోర్టు నందు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల మీ పరోక్షమున పిటిషన్‌ను తీర్మానించబడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
చుండూరి వెంకట్రావు
మోరుబోయిన కోటయ్య
పసుపులేటి గోపాలరావు
పేర్ల మల్లిఖార్జునరావు
అడ్వకేట్స్ జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు
ప్రకాశం జిల్లా
సెల్ : 9440510269

కోర్టు వారి నోటీసు
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, అద్దంకి వారి కోర్టులోజి
I.A.NO: 357/2024
IN
O.S.NO:152/2015

Between:
అడపా దేవి ......పిటిషనరు/వాది
మరియు
మేదరమెట్ల రవికిరణ్ మరియు ఇంకొకరు .... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To

2వ రెస్పాండెంట్: తిరుమలశెట్టి మారుతీ కుమార్, తండ్రి కోటేశ్వరరావు, ప్రెసిడెంట్, భవన వెల్ఫేర్ సొసైటీ, నం.192/2008, మేదరమెట్ల గ్రామం, కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా,

2వ రెస్పాండెంట్ అయిన మీపై పిటిషనరు అయిన అడపా దేవి అనువారు, మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, అద్దంకి వారి కోర్టులో, ఒ.యస్. నం. 152/2015 దావాలో, ఐ.ఏ.నం357/2024 లో 2వ రెస్పాండెంట్ అయిన మీకు అనేక పర్యాయ ములు నోటీసులు పంపినను తీసుకోనకుండా కాలయాపన చేయుచున్నదున కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున తేది 20-09-2024న ఉదయం గం: 10-30 ని:లకు మీరు స్వయంగా గాని లేక, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్ / దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

వాయిదా తేది : 20-9-2024
అద్దంకి
తేది : 22-08-2024 ఇట్లు
నాదెండ్ల దశరథ రామయ్య
వాది తరుపు అడ్వకేట్, అద్దంకి

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, అద్దంకి
I.A.NO: 806/2023
IN
O.S.NO: 174/2015

Between:
గుత్తికొండ సుజాత .... పిటిషనర్ /వాది
అండ్
కట్టా రామారావు & 19 అదర్స్ ...... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To

చెరుకూరి శ్రీనివాసరావు (R20)
S/o సీతారామయ్య, R/o దరిశి అగ్రహారం (గ్రామం) మార్టూరు (మం) బాపట్ల (జిల్లా)

పై నంబర్ పిటిషన్ లో పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు పిటిషన్ నోటీసు పంపిన మీరు నోటీసులు తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందువలన ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు పిటిషన్ నోటీసు జారీ అగునట్లుగా పైకోర్టు వారు ఉత్తర్వులు దయచేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తే : 27-09-2024 దిన ఉదయం 10.30 ని.లకు మీరు గాని, మీ తరపు వకీలు గాని హాజరై తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలుసుకునేది.

వాయిదా తేది :27-9-2024
అద్దంకి ఇట్లు
తేది : 22-08-2024 **నాదెండ్ల హరిబాబు**
పిటిషనర్ వాది / తరపు న్యాయవాది
అద్దంకి

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P.నెంబర్:63/2023

పొదిలి రమేష్ అలియాస్ రమేష్‌బాబు .. పిటిషనర్
వర్సెస్
పొదిలి శ్రీలక్ష్మి అలియాస్ శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ ... రెస్పాండెంట్స్

టు,
పొదిలి శ్రీ లక్ష్మీ అలియాస్ శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ, భర్త పొదిలి రమేష్ & తండ్రి కోమటికుంట సుబ్బారావు, వయసు 25 సంవత్సరాలు, హిందూ, కూలి, ఆర్/ఓ మెయిన్ రోడ్డు, హెచ్. పి.పెట్రోల్ బంక్ ఎదురు, సూర్యచంద్ర కూల్‌డ్రింక్ షాప్ లైన్, ఓల్డ్ దామావారిపాలెం అద్దంకి టౌన్ & మండలం, ప్రకాశంజిల్లా.

నోటీసు

పై నెంబర్ కేసు తేదీ :30 -08-2024 దిన మీ నోటీసు కొరకు వాయిదా ఉన్నది. కావున పై నెంబరు కేసు యందు మీకు ఏవైనా ఆక్షేపణలు ఉన్న యడల తేది: 30-08-2024 దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును అని మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు //

తేది: 22-08-2024
వాయిదా తేది : 30-08-2024

ఇట్లు
ఎస్.ఎం.బాషా,
పిటీషనర్ తరుపు అడ్వకేట్,
పొదిలి & దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ :9949435269.

వీధుల్లో శునకాల స్వైర విహారం

కొత్తవారు రావాలంటే భయంతో వణుకు

నియంత్రణలో అధికారులు విఫలం

ప్రజాశక్తి-తర్లుపాడు

తర్లుపాడు మండలంలో ఎక్కడ చూసినా కుక్కల బెడద తీవ్రంగా పెరిగిపోయింది. ఇటీవల కుక్కలు దాడులతో అనేకమంది పిల్లలు, పెద్దలు తీవ్ర గాయాల పాలైన సందర్భాలు ఉన్నాయి. వాహనదారులు ప్రమాదాలకు గురైన సమయాలు అనేకం. గతంలో కుక్కల సంతతి ఎక్కువైతే పట్టుకొని చంపేవారు. అయితే సమాజంలో ఏ జంతువు వన్యప్రాణి ప్రాణం తీసే అధికారం ఎవరికీ లేదని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో మండల కేంద్రం, గ్రామం అనే తేడా లేకుండా కుక్కల సంతతి పెరిగిపోయింది. ఫలితంగా జనాలపై వాటి దాడులు మరీ ఎక్కువయ్యాయి. పలు సందర్భాల్లో పిల్లలు పెద్దలు ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉన్న పరిస్థితులు దాపురించాయి. తల్లిదండ్రులు ధైర్యంగా పిల్లలను రోడ్ల మీదికి పంపలేని పరిస్థితి నెలకొంది. అయితే కుక్కల సంతతి నియంత్రణ కోసం ప్రభుత్వం శస్త్ర చికిత్స చేయడం మొదలుపెట్టింది. ఇందులో భాగంగా చాలా జిల్లాలు, మండలాల్లో, కొన్ని చిన్నచిన్న గ్రామాల్లో సైతం కుక్కలు బెడదను అరికట్టేందుకు అధికారులు కుక్కల సంతతి నియంత్రణ చేపట్టేందుకు శస్త్ర చికిత్స చేయడం ప్రారంభించారు. మరి తర్లుపాడులో ఆ దాఖలాలు ఎక్కడ కనిపించలేదని చెప్పవచ్చు. రాత్రులు ఎవరైనా కొత్తవారు రావాలన్నా, ఏదైనా పనులకు వెళ్లి ఆలస్యంగా ఇంటికి వచ్చేవారికి కుక్కల వలన ఇబ్బందులు తప్పడం లేదు.

తర్లుపాడులో రాత్రివేళ రోడ్డుపై సంచరిస్తున్న శునకాలు

గుంపులుగా సంచరిస్తూ దాడులు

ఒకటి రెండు కాదు, 15కు తక్కువ కాకుండా శునకాలు వీధుల్లో స్వైర విహారం చేస్తున్నాయి. వాహనదారులపై, చిన్నపిల్లలపై, ప్రజలపై దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయి. మండల కేంద్రమైన తర్లుపాడులో లెక్కకు మించి వీధుల్లో సంచరిస్తూ, బాటసారులను భయపెడుతున్నాయి. పాఠశాలలకు వెళ్లాలంటే కుక్కల భయంతో విద్యార్థులు జంకుతున్నారు. కుక్కలను చూస్తే తప్పించుకుని తిరగాల్సిన పరిస్థితి ప్రజలకు ఏర్పడింది. ఇటీవల తర్లుపాడు మండల కేంద్రంలో ముగ్గురిని, నాగేండ్ల ముడుపు, చెన్నారెడ్డిపల్లి గ్రామాల్లో ఒక్కొక్కరి చొప్పున, గ్రామాల్లో అక్కడక్కడ పలుచోట్ల కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, మార్కాపురం ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స పొందారు. ఈ సంఘటనలు చూసి వివిధ గ్రామాల ప్రజలు, పనుల నిమిత్తం మండల కార్యాలయాలకు రావాలంటేనే భయభ్రాంతులకు గురవుతున్నారు. కుక్కల బెడదపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

నియంత్రణ లేకపోవడమే అసలు సమస్య

మండల కేంద్రమైన తర్లుపాడులో కుక్కల నియంత్రణ చర్యలు అటకెక్కడంతో, వీటి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. గతంలో కుటుంబ నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులు ప్రయత్నించినా అది కార్యరూపం దాల్చలేదు. సంతానోత్పత్తి తగ్గించే చర్యలు చేపట్టలేదు. దీంతో వందల సంఖ్యలో కుక్కలు మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్ళలో, వీధులలో సంచరిస్తున్నాయి. నిత్యం ఏదో ఒక చోట కుక్కల దాడిలో ప్రజలు గాయాల పాలవుతున్నారు.

రోడ్డుపై తిరుగుతున్న కుక్కలు

మండల కేంద్రంతో సహా శివారు ప్రాంతాల్లో కూడా కుక్కల బెడద ఎక్కువైంది. రాత్రి పగలు తేడా లేకుండా ద్విచక్ర వాహన చోదకులు, బాటసారులకు ఇవి కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. రాత్రుళ్ళు గుంపులు గుంపులుగా కుక్కలు వీధుల్లో తిరుగుతూ భయాందోళనకు గురిచేస్తున్నాయి. బయట ఉన్న వాహనాల సీట్లు కూడా పాడు చేస్తున్నాయి. ఎక్కువగా వాహన చోదకులపై దాడి చేస్తున్నాయి. రాత్రి వేళలో ట్యూషన్ నుంచి తిరిగి వెళ్లే పిల్లలపై కూడా దాడులు చేస్తున్నాయి. కుక్కల అరుపులు, ఏడుపులతో రాత్రులు నిద్రలేక మండలం కేంద్రం మరియు గ్రామాల్లోని ప్రజలు అల్లాడుతున్నారు.

నేడు గిద్దలూరులో ఎంపీ మాగుంట పర్యటన

ప్రజాశక్తి - గిద్దలూరు

ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం గిద్దలూరులో పర్యటించనున్నట్లు టీడీపీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. గిద్దలూరు పట్టణంలోని రాచర్ల గేట్ సెంటర్‌లో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం నిర్మించనున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి రైల్వే గతిశక్తి అధికారులు, మున్సిపల్, ఆర్‌అండ్‌బి అధికారులతో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు.

రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి-టంగుటూరు

రైతులు వ్యవసాయ పద్ధతులు పాటించాలని ఒంగోలు జిల్లా వనరుల కేంద్రం శిక్షణా సమన్వయ కర్త రామోహన రావు అన్నారు. జరుగుమల్లి మండలంలోని వర్ధినేనివారి పాలెం గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామోహనరావు మాట్లాడుతూ అవసరమైన మేరకే పురుగు మందులను పిచికారీ చేయాలన్నారు. పురుగు మందులు వాడని రైతులకు రైతు ఉత్పత్తి దారుల సంఘాల ద్వారా రిజిస్ట్రేషన్ చేయించి, వారి ఉత్పత్తులను సరసమైన ధరలకు విక్రయించనున్నట్లు శింగరాయకొండ వ్యసాయాధికారి నిర్మలకుమారి తెలిపారు. జరుగుమల్లి వ్యవసాయాధికారి యుగంధరరెడ్డి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడులు పొందటానికి అవసరమైన మేలైన వ్యవసాయ సాగు పద్ధతులు పాటించాలన్నారు.

జాగ్రత్తలతో అతిసార కట్టడి

ప్రజాశక్తి - మద్దిపాడు

ముందస్తు జాగ్రత్తలతో అతిసారాని కట్టడి చేయవచ్చని జలజీవన్ మిషన్ డిపిఎంయూ సిబ్బంది పేర్కొన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడు, బసవన్నపాలెం ఉన్నత పాఠశాలల్లో గురువారం డయేరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అతిసార వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంయూ సిబ్బంది సుధీర్, జిల్లా కోఆర్డినేటర్స్ రవి, కేశవ, ఎన్జీవో బాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల సుస్థిరాభివృద్ధి కోసం..

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టాల్సిన కొత్త పనులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లావ్యాప్తంగా కలెక్టర్ ఆదేశాల మేరకు వారం రోజులు పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. జిల్లాలో చెత్త నిల్వ కేంద్రాలను అక్టోబర్ రెండో తేదీ నాటికి వాడుకలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టారు. గ్రామసభల్లో గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా ఏ పనులు చేపట్టి అభివద్ధి చేసుకోవాలో తీర్మానించనున్నారు. ఉపాధి హామీ పనులు కూలీలు, రైతులకు ఉపయోగపడేలా ప్రణాళికాబద్ధంగా పనులు జరిగేలా గ్రామ సభలను నిర్వహించనున్నారు.

స్థానిక అవసరాల మేరకు ఉపాధి హామీ పనులు చేపట్టాల్సి ఉంది. వేతనదారుల హక్కులు కాపాడుతూ గ్రామసభలు జరిపి స్థానికంగా అవకాశం ఉన్న అన్ని రకాల పనులను చేపట్టాల్సి ఉంది. నిబంధనల మేరకు గ్రామాల్లో చేపట్టే పనుల్లో నేల, నీరు, వృక్షసంపద పెంపుదలకు కేటాయించాలి. వ్యవసాయ అనుబంధ రంగాల కోసం పనులు చేపట్టాలి. నీటి సంరక్షణ, మౌళిక సదుపాయాల కల్పన. వ్యక్తిగతంగా లబ్ధినిచ్చే పనులు చేపట్టాలి. జిల్లాలో ఉన్న సముద్రతీర ప్రాంత మండలాలు, మిగతా ఎగువ ప్రాంత మండలాల వారీగా పనులను గుర్తించాల్సి ఉంది.

ఇ-క్రాప్ నమోదు ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి - కంభం రూరల్

మండలంలోని ఎల్ కోట గ్రామంలో గురువారం మండల వ్యవసాయ అధికారి డి.స్వరూప ఈ -పంట నమోదు ప్రక్రి యను పర్యవేక్షించారు. దీనిలో భాగంగా వరి, మొక్కజొన్న, కంది, మిరప పంటల నమోదు ప్రక్రియను పరిశీలించారు. రైతులకు పంటల నమోదు గురించి దాని ప్రాముఖ్యత గురిం చి తెలియజేశారు. నమోదు ప్రక్రియ సెప్టెంబర్ నెల 15వ తేదీలోపు ముగియనుంది కావున రైతులందరూ త్వరగా పంటల వివరాలను గ్రామ వ్యవసాయ సహాయకులకు అందజేసి నమోదు చేయించుకోవాలని కోరారు.

భూముల కౌలుకు బహిరంగ వేలం

ప్రజాశక్తి- రాచర్ల

రాచర్ల మండలం జె.పుల్లల చెరువు గ్రామ సమీపంలోని శ్రీ నెమలిగుండ్ల రంగనాయకస్వామి దేవస్థానం భూముల కౌలుకు సెప్టెంబర్ 2, 3 తేదీలలో బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వణాధికారి బి.రమేష్ తెలిపారు. మూడు సంవత్సరాల కాలపరిమితి ప్రకారం దేవస్థానం భూములు గల ఆయా గ్రామాల్లో దేవస్థానం అధికారుల సమక్షంలో ఈ కౌలు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఓటరు సర్వే నిర్వహించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సంక్షిప్త ఓటర్ల జాబితాలలో భాగంగా ఇంటింటా ఓటర్ల సర్వే నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యదర్శి వివేక్ యాదవ్ తెలిపారు. గురువారం యర్రగొండపాలెం పట్టణంలోని మండల పరిషత్ సమావేశపు భవనంలో ఉన్నతాధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో తహశీల్దార్ ఎం.హరిబాబు, డిప్యూటీ తహశీల్దార్ ఉప్పలపాటి విజయ భాస్కర్, సూపర్‌వైజర్లు, బీఎల్వోలు, ఎన్నికల సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎం.హరిబాబు మాట్లాడుతూ సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా రూపొదించడానికి అక్టోబర్ 18వ తేదీ వరకు ఇంటింటా ఓటర్ల సర్వే జరుగుతుందని చెప్పారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలు పక్కాగా అమలు చేయాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అభివృద్ధికి సహకరించండి: ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్

పలు పనులపై మంత్రులు, అధికారులకు వినతిపత్రాలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల పార్లమెంట్ పరిధిలోని ఆరు నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేసి నిధుల మంజూరు గురించి వారితో చర్చించినట్లు బాపట్ల ఎంపి తెన్నేటి కష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం వెలగపూడిలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి పొంగూరి నారాయణను కలిసి బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ పరిధిని పెంచమని కోరారు. దీని ద్వారా నూతనంగా ఏర్పడిన జిల్లాకు ఆదాయం మరింతగా పెరుగుతుందన్నారు. రోడ్లు, భవనాలు శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డిని సచివాలయంలో కలిసి గుంటూరు – చీరాల మధ్య రహదారి అభివృద్ధి గురించి చర్చించడం జరిగిందన్నారు. వెలగపూడిలో పర్యాటక శాఖ కార్యదర్శి వాడరేవు వినయ్ చంద్‌ని కలిసి బీచ్‌లలో వాటర్ స్పోర్ట్స్‌ను అందుబాటులోకి తేవాలని కోరారు. పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహార శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ని కలిసి బాపట్ల పార్లమెంటు పరిధిలో రైతులకు రావలసిన ధాన్యం సేకరణ బకాయిలను త్వరగా చెల్లించాలని కోరారు.

మంత్రి నారాయణకు వినతిపత్రం అందజేసి సమస్యలు వివరిస్తున్న ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్

సోలార్ ప్యానల్స్ ఏర్పాటుతో ఆదాయం

ఏపిసిపిడిసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ సుబ్బారావు

ప్రజాశక్తి - మద్దిపాడు

రైతులు తమ పొలాల్లో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా మంచి ఆదాయం గడించవచ్చని ఏపీసీపీడీసీఎల్ ఛీఫ్ జనరల్ మేనేజర్ డి.సుబ్బారావు అన్నారు. మండల కేంద్రం మద్దిపాడు సబ్ స్టేషన్‌ను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ వ్యవసాయం పూర్తిగా బోర్లపై ఆధార పడవలసిన పరిస్థితులు ఉన్న నేపథ్యంలో విద్యుత్ ఉత్పాదకతను పెంచడానికి సోలార్ ప్యానల్స్ ఏర్పాటును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో సబ్ స్టేషనుకు కిలో మీటర్ దూరంలో ఉన్న రైతులు తమ పొలాలలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవడానికి కార్పొరేషనుకు లీజుకు ఇస్తే ఎకరాకు 30 వేల రూపాయలు ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతులు పాస్ పుస్తకాలతో స్థానిక విద్యుత్ శాఖ ఏఈని సంప్రదించాలని తెలిపారు. ఈ క్రమంలో మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరు నాగేశ్వరరావుకు చెందిన పొలాన్ని అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఒంగోలు ఎస్ఈ వివి సత్యనారాయణ, ఈఈ శ్రీనివాసులు, డిఈఈ మోహన్ రావు, ఏఈ చెన్నారెడ్డి పాల్గొన్నారు.

పొలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

సిపిఎం నేత సాయిబాబుకు ఘన నివాళి

సాయిబాబు చిత్రపటానికి నివాళ అర్పిస్తున్న మణిలాల్

ప్రజాశక్తి - రేపల్లె

సిపిఎం రేపల్లె డివిజన్ నాయకులు, కార్మిక నేత కామ్రేడ్ దివి సాయిబాబు 18వ వర్ధంతి సభ స్థానిక సిపిఎం కార్యాలయం కొరటాల సత్యనారాయణ మీటింగ్ హాలులో గురువారం నిర్వహించారు. సాయిబాబు చిత్ర పటానికి సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్, దివి సాయిబాబు సతీమణి దివి రజనీ, కుమార్తె దివి జాహ్నవి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ కామ్రేడ్ దివి సాయిబాబు సిపిఎం రేపల్లె కార్యదర్శిగా, సిఐటియు, చేనేత కార్మిక నేతగా పాత రేపల్లె తాలూకా ప్రాంతంలో కార్మిక, రైతాంగ, వ్యవసాయ కార్మిక, చేనేత కార్మికుల ఉద్యమాల్లో అనేక పోరాటాలు తుదిశ్వాస విడిచేవరకు పని చేశారు. పాత రేపల్లె తాలూకా ప్రజా సమస్యలపై పోరాటాల్లో అనేక సార్లు అరెస్టులు అయ్యారని అన్నారు. ఆనారోగ్యం ఉన్నపటికీ ప్రజల్లో ఉండి చివరి వరకు ఎర్రజెండా విడవని ఆదర్శప్రాయుడని అన్నారు. సాయిబాబు చిన్న వయసులో ఆనారోగ్య సమస్యతో చనిపోవటం రేపల్లె ప్రాంత సిపిఎం ఉద్యమానికి పెద్దలోటని అన్నారు. దేశవ్యాప్తంగా సిపిఎం ప్రజా సమస్యలు, నిరంతరం పోరాటాలు నడుపుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల గురించి మాట్లాడకుండా రోజువారి విద్యుత్ గ్యాస్, పెట్రోలు, డీజిల్, నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ తమవి సంక్షేమ ప్రభుత్వాలని ప్రచారం చేసుకొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజలపై భారాలు పడనివ్వం అంటు ఎన్నికలు ముందు హామీలు ఇచ్చి ఇప్పుడు విద్యుత్ స్మార్ట్ మీటర్లు పెట్టడం అంటే ప్రజలను మోసం చేయటం అన్నారు. కావున ఎవరు అధికారంలో ఉన్న ప్రజల మీదా భారాలు పడే సమస్యలపై పోరాటాలు సిపిఎంగా నిర్వహిస్తామని అన్నారు. సభలో కుటుంబ సభ్యులు దివి రజని, కె జోషి, దివి జాహ్నవి, కె విరాన్స్ సిపిఎం నేతలు వై కిషోర్, కె అశ్వీరదాం, కె గోపి, ప్రజాసంఘాలు నాయకులు కె సాయి ప్రసాద్, జె ధర్మరాజు, వై నవీన్ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : రేపల్లె డివిజన్ కార్మికనేత కామ్రేడ్ దివి సాయిబాబు 18వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రథం సెంటర్ వద్ద సాయిబాబు చిత్రపటానికి సిఐటియు అధ్యక్షురాలు రమాదేవి, చేనేత సంఘం సీనియర్ నాయకులు శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు మురుగుడు సత్యనారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ దివి సాయిబాబు, సిఐటియు, చేనేత కార్మిక నేతగా పాత రేపల్లె తాలూకా ప్రాంతంలో కార్మిక, రైతాంగ, వ్యవసాయ కార్మిక, చేనేత కార్మికులు ఉద్యమాల్లో అనేక పోరాటాలు చేసి తుదిశ్వాస విడిచేవరకు పనిచేశారని అన్నారు. విద్యార్థి దశ నుండే ఉద్యమాల్లో చురుగ్గా పనిచేశాడని కొనియాడారు. ప్రజా సమస్యలపై పాత రేపల్లె తాలూకా ప్రజా పోరాటాలలో అనేక సార్లు అరెస్టులు అయ్యారని తెలిపారు. ఆనారోగ్యం ఉన్నపటికీ ప్రజల్లో ఉండి చివరి వరకు ఎర్రజెండాని విడవని ఆదర్శప్రాయడని అన్నారు. చిన్న వయసులో ఆనారోగ్య సమస్యతో చనిపోవటం కార్మిక ఉద్యమానికి పెద్దలోటు అన్నారు. దేశవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై ఇచ్చే పిలుపులను అందుకుని ప్రజ సమస్యలుపై నిరంతరం పోరాటాలు నిర్వహించేవాడని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులు లేకుండా చేస్తున్నారని అన్నారు. లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల రక్షణగా ఉండే చట్టాలను రద్దుచేస్తుందని ఆగ్రహ వ్యక్తం చేశారు. పనిగంటలు పెంచుతున్నారే గాని, పెరుగుతున్న ధరల గురించి మాట్లాడటం లేదని అన్నారు. రోజువారీ నిత్యావసరాల ధరలు పెంచుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సభలో సిఐటియు అధ్యక్షురాలు రమాదేవి, చేనేత కార్మికసంఘం నాయకులు నాగమల్లేశ్వరవు, గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దానియేలు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్ కుమార్, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

వివాహ వేడుకల్లో ఎంఎల్ఏ మాధవి, సాంబశివరావు

వివాహ వేడుకల్లో ఎంఎల్ఏ ఏలూరి

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని నాగండ్ల గ్రామంనకు చెందిన యువ పారిశ్రామికవేత్త సోమేపల్లి శివప్రసాద్, విజయలక్ష్మి దంపతుల కుమారుని వివాహ వేడుకల్లో పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు, గుంటూరు పశ్చిమ శాసన సభ్యురాలు గల్లా మాధవి తోపాటు అద్దంకి మాజీ శాసన సభ్యులు బాచిన చెంచు గరటయ్య పాల్గొన్నారు. గల్లా మాధవి స్థానిక మహిళలతో కలిసి గ్రామంలో పసుపు కుంకమ పంపిణీలో కూడా పాలుపంచుకున్నారు. అనంతరం విజయలక్ష్మి, శివప్రసాద్ల కుమారున్ని దీవించారు. గురువారం రాత్రి గుంటూరులోని కళ్యాణ మండపంలో జరిగే వివాహ వేడుకలకు హాజరు కానున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు చెరుకూరి రమేష్, సోమేపల్లి రామ్మోహనరావు, అంజిబాబు, వీరగంధం ఆంజనేయులు, వీరంగంద శ్రీనివాసరావు, రావి అంకమ్మ చౌదరి, నాయుడు హనుమంతరావు, చెరుకూరి బ్రహ్మయ్య, చెరుకూరి రాజేంద్ర, మార్టూరు రాయల్ కాలేజీ చైర్మన్ వీరగంధం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు పర్యవేక్షిస్తున్న కమిషనర్ చక్రవర్తి

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - చీరాల

సీజనల్ వ్యాధులు ప్రబల కుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి తెలిపారు. పట్టణంలోని 22వ వార్డులో మురుగు కాలవను ఆయన పరిశీలించారు. కాలవలోని సిల్టు, మురుగు నీటిని తొలగించేందుకు పారిశుద్ధ్య కార్మికుల వెళుతుండగా కరెంటు సరఫరా కావడంతో పారిశుద్ధ్య పనులకు విద్యుత్ స్తంభం ఆటంకంగా ఉన్నది. మురుగు నీరు పారుదల లేక పోవడంతో స్థానికులు అంటువ్యాధుల బారిన పడుతున్నా రని ఆవేదన చెందుతూన్నారు. ఈ నేపథ్యంలో కమిషనర్ ఆ ప్రాంతాన్ని పరిశీలించి కాలవలోని విద్యుత్ స్తంభాన్ని మార్చుటకు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. దింతో వైకుంటపురం, దండుబాటు ప్రధాన మురుగు కాలవగా ఉండటంతో అక్కడ ఉన్న విద్యుత్ స్తంభాన్ని అధికారులు తొలగించి రోడ్డు పక్కకు మార్చారు. ఈ సందర్భంగా కాలువల్లోని వ్యర్థాలను పారిశుద్ధ కార్మికుల తొలగించి డ్రైనేజీ పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఆ ప్రాంత వాసుల ఇబ్బందులను గుర్తించి మురుగ నీరు పారుదల జరిగేలా చర్యలకు చేపట్టడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ముండ్లమూరు ఎస్ఐగా నాగరాజు

ఎస్ఐ నాగరాజు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ముండ్లమూరు

నూతన ఎస్ఐగా వై నాగరాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఒంగోలు పిటిసిలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. పోలీసు స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సిబ్బందితో సమావేశమై మండల పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆయనను పలువురు అభినందించారు.

వివాహ వేడుకల్లో మంత్రి గొట్టిపాటి

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని వివిధ గ్రామాల్లో వివాహ వేడుకలు మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై వధూవరులను గురువారం ఆశీర్వదించారు. మండలంలోని కొండమంజు లూరు గ్రామానికి చెందిన యేషయ్య, సుజాత దంపతుల కుమారుడు నాని యశ్వంత్ వివాహానికి హాజరై వరుని ఆశీర్వదించారు. భగవాన్ రాజుపాలెంలో గుంటుపల్లి చంద్రారావు, అంజలి దంపతుల కుమారుడు ముఖేష్ వివాహానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. జాగర్లమూడి వారిపాలెంలో జాగర్లమూడి ఆంజనేయులు, అనంతలక్ష్మి దంపతుల కుమారుడు దినేష్ వెంకట సాయి వివాహానికి హాజరై వరుడు దినేష్ వెంకట సాయికి ఆశీస్సులు తెలిపారు. పంగులూరులోని బాచిన వెంకట సుబ్బారావు, శైలజ దంపతుల కుమార్తె సాయి లక్ష్మి వివాహానికి హాజరై సాయి లక్ష్మికి ఆశీస్సులు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అద్దంకి : మార్టూరు వాస్తవ్యులు మండవ వెంకట కృష్ణమూర్తి, విజయలక్ష్మి దంపతుల కుమార్తె కరిష్మా, జె పంగులూరు మండలం కొండమంజులూరు సందిపాగు ఏషయ్య సుజాత దంపతుల కుమారుని వివాహం సందర్భంగా హాజరై వరుడు నాని యశ్వంత్, భగవాన్ రాజుపాలెం గ్రామంలో గుంటుపల్లి చంద్రారావు, అంజలి దంపతుల కుమారుని వివాహంకు హాజరై ముఖేష్, జాగర్లమూడివారిపాలెం గ్రామానికి చెందిన జాగర్లమూడి ఆంజనేయులు, అనంతలక్ష్మి దంపతుల కుమారుని వివాహం సందర్భంగా దినేష్ వెంకటసాయిని ఆశీర్వదించారు. అద్దంకి మండలం బొమ్మనంపాడు గ్రామ టిడిపి నేత మోటుపల్లి నాగేశ్వరరావు, వెంకట సుభాషిణి దంపతుల కుమార్తె వివాహంకు హాజరై వధువు కీర్తినవ్య పూర్ణిమ, అద్దంకి పట్టణానికి చెందిన గరికపాటి కోటేశ్వరరావు, రమాదేవి దంపతుల కుమార్తె వివాహంకు హాజరై వధువు సంధ్యారాణి, టిడిపి పట్టణ నేత గార్లపాటి శ్రీనివాసరావు, రాధా రాణి దంపతుల కుమారుని వివాహంకు హాజరై వరుడు సునోద్ కుమార్, కాకానిపాలెంకు చెందిన చెన్నుపాటి వీరాంజనేయులు, రత్నకుమారి దంపతుల కుమార్తె వివాహంకు హాజరై వధువు అలేఖ్య, చినకొత్తపల్లిలో మనం సాంబయ్య, శ్రీదేవి దంపతుల కుమార్తె వివాహంకు హాజరై వధువు వెంకటలక్ష్మిదంపతులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆశీర్వధించి శుభాకాంక్షలు తెలిపారు.

కొండమంజులూరులో పెళ్లి వేడుకల్లో మంత్రి గొట్టిపాటి రవి

సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ కొండయ్య

ప్రతి గ్రామంలో సభలు

ప్రజాశక్తి - చీరాల

నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజల అవసరాలు, మౌలిక వసతులు, సమస్యలపై స్వయంగా తెలుసుకునేందుకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంఎల్ఏ ఎంఎం కొండయ్య తెలిపారు. స్థానిక తన క్యాంపు కార్యాలయంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పౌర పరిజ్ఞాన సమాచారంపై గ్రామ స్థాయి అధ్యక్షులతో గురువారం సమావేశం నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ, నీటి సంరక్షణ, మౌలిక సదుపాయాల కల్పన, వ్యక్తిగత లబ్దిచేకూర్చే పనులు వీటన్నిటికీ ప్రాధాన్యత ఇస్తూ గ్రామ సభలు జరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో చీరాల, వేటపాలెం ఎంపిడిఒలు, తహశీల్దారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సాగునీరు అందించాలి

ప్రజాశక్తి - నగరం

సాగునీరు అందటం లేదని రైతుల పడుతున్న ఇబ్బందులను మంత్రి అనగాని సత్య ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి ఇరిగేషన్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగు నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ ఎందుకు రైతులను ఇబ్బంది పెడుతున్నారని ప్రశ్నించారు. వరి నాట్లు పూర్తిగా పడే వరకు పంట కాలువలపై ఇరిగేషన్ సిబ్బంది పర్యటించి రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సకాలంలో నాట్లు పడేలా చూడాలని ఇరిగేషన్ ఎస్ఇ ఉమామహేశ్వరరావుకు చెప్పారు. సాగు నీరు విషయంలో జాప్యం వహిస్తే సహించేది లేదని అన్నారు. సాగునీరు అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దని అధికారులకు సూచించారు.

మంత్రి అనగాని సత్యప్రసాద్

మంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి- నగరం

మండలంలోని దూళిపూడి పంచాయతీలో జరిగే రెవెన్యూ సదస్సులు, స్థానిక 30 పడకల ఆసుపత్రి శంకుస్థాపన పనులకు మంత్రి అనగాని సత్యప్రసాద్ హాజరవుతున్న సందర్భంగా సభా ఏర్పాట్లను రేపల్లె ఆర్డీఓ హెలా షారోన్ గురువారం పరిశీలించారు. రెవెన్యూ, పంచాయతీ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఏర్పాట్లన్ని పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దారు జి నాంచారయ్య, ఎంపిడిఒ చక్రపాణి ప్రసాద్ పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆర్డిఒ హేలాషారోన్

శ్రమకు తగ్గ ఫలితమేదీ..?

- ఫలసేకరణకు సహకారం శూన్యం
- చెంచుల శ్రమను దోచుకుంటున్న గిరిజన సహకార సంస్థ ఉద్యోగులు

అటవీ ఫలసాయం విక్రయిస్తున్న మహిళ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచు గిరిజనుల ఉపాధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ చెబుతోంది. ఆచరణలో మాత్రం చెంచు గిరిజనులకు ప్రతిచోటా అన్యాయం జరుగుతూనే ఉంది. ఐటిడిఎ శ్రీశైలం పరిధిలో నివసించే చెంచులు గిరిజనులు నల్లమల అటవీలో లభించే ఉత్పత్తులను సేకరించి గిరిజన స్టోర్స్‌లో అమ్మి తద్వారా ఉపాధి పొందవచ్చు. అటవీ ప్రాంతంలో ఎక్కువగా మారేడు గడ్డలు, ఆటవీ తేనే, తేనె మైనవం, కానుగపప్పు, ముష్టి గింజలు, కుంకుడు కాయలు, కరక్కాయలు, చిల్లగింజలు, నర మామిడి చెక్క, ఎండు ఉసిరిక పప్పు, విప్పరవ్వ, విప్పపరక, తానికాయలు, కరయాజిగురు, కొండగోగు జిగురు, చింతపండు తదితర ఫలాలు లభిస్తాయి. గిరిజనులు వాటిని సేకరించి శ్రీశైలం ఐటిడిఎ పరిధిలోని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి కుటుంబాలను పోషించుకుంటారు.

చెంచుల శ్రమను దోపిడీ

ఆరుగాలం కష్టించి ఆటవీ ఫలసాయాలు తీసుకొచ్చి గిరిజన స్టోర్లలో విక్రయించేందుకు వెళితే గిరిజన సహకార సంస్థ సిబ్బంది తమ శ్రమను దోచుకుంటున్నట్లు చెంచులు వాపోతున్నారు. అటవీ ఫలసాయంలో నాణ్యత లేదని, రెండోరకం అంటూ ధరల్లో కోతలు విధిస్తున్నట్లు వారు వాపోతున్నారు. రోజంతా కష్టపడినా పప్పు, ఉప్పు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు గిరిజన సహకార సంస్థ స్టోర్‌లలో అన్ని వస్తువులు కొనుగోలు చేయడం లేదని చెబుతున్నారు. ఫలితంగా తాము ఉపాధిని కోల్పోవాల్సి వస్తుందని చెబుతున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని గిరిజనులు సేకరించిన ఉత్పతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రాలు ఇవే..

సొసైటీ	మండలం	కొనుగోలు కేంద్రం
దోర్నాల	దోర్నాల	చిలకచెర్ల
దోర్నాల	దోర్నాల	చింతల
దోర్నాల	యర్రగొండపాలెం	గంజివారిపల్లి
దోర్నాల	గిద్దలూరు	దిగువమెట్ట

కుటుంబ పోషణ భారంగా ఉంది

పులిచెర్ల చిన్న ఈదమ్మ, గిరిజన మహిళ, మురికిమళ్ల

అటవీ ప్రాంతంలో ఆరుగాలం శ్రమించి సేకరించిన అటవీ ఫలసాయానికి సరైన ధర లభించడం లేదు. ఫలితంగా కుటుంబ పోషణ భారంగా మారుతుంది. సేకరించిన వస్తువులు బాగా లేవంటూ మెలిక పెడుతూ ధరను దిగకోస్తున్నారు. దీంతో శ్రమకు తగ్గ ఫలితం ఉండటం లేదు.

ప్రభుత్వ ధరలకే కొనుగోలు చేయాలి

తాటి నాగేశ్వరరావు, గిరిజనుడు, వేగినాటి కోటయ్య నగర్

గిరిజనులు సేకరించిన ఫలసాయాన్ని గిరిజన సహకార సొసైటీల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే కొనుగోలు చేయాలి. కాని సిబ్బంది అవకతవకలకు పాల్పడుతున్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి. గిరిజనులకు న్యాయం చేయాలి. తక్కువ ధరలు ఇస్తున్నందున్న కుటుంబ పోషణం కష్టంగా ఉంది

ఒంగోలు కమిషనర్‌గా వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.జశ్వంతరావు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నూతన కమిషనర్‌గా కె.వెంకటేశ్వరరావును నియమిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కె.వెంకటేశ్వరరావు ప్రస్తుతం నరసాపురం కమిషనర్‌గా పనిచేస్తున్నారు. ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ ఎం.జశ్వంతరావుకు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వకపోగా, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు. కొత్త కమిషనర్ కె.వెంకటేశ్వరరావు 2,3 రోజులలో విధులలో చేరనున్నట్లు సమాచారం.

వినతి పత్రం అందజేస్తున్న కాలేషా

అర్జీలు స్వీకరించాలని వినతి

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టర్ : ప్రకాశం, బాపట్ల జిల్లాల దివ్యాంగుల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ జి. అర్జునను నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ కాలేషా గురువారం కలిశారు. జాతీయ వికలాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ(ఎన్ హెచ్‌ఎఫ్‌డిసి) ద్వారా 2024-2025 సంవత్సరాల్లో రుణాలు ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలేషా మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో అర్హులైన వికలాంగులకు జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ ద్వారా రుణాలు పొందేందుకు అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఏపి దివ్యాంగుల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గత రెండు నెలల క్రితం లిఖిత పూర్వక ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. నేటికీ ఆ ఆదేశాలు అమలు కాలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి జాతీయ ఆర్థిక అభివృద్ధి సంస్థ ద్వారా రుణాలు ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు బాణావతే వెంకటేశ్వరరావు, రాజు, మహేష్ పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలను నిర్వీర్యం చేయొద్దు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని ఉర్దూ యుపి పాఠశాలను నిర్వీర్యం చేయవద్దని ఆ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ డి.చిన్న హుస్సేన్ వలి, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉర్దూ యూపి పాఠశాలలో సయ్యద్ గఫార్ సాహెబ్, పి.ముత్తుజావలి ఉర్దూ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం పని సర్దుబాటు పేరుతో ఈ పాఠశాలలోని ఉర్దూ ఉపాధ్యాయులను తెలుగు మీడియం పాఠశాలలకు పంపడం సరికాదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఉర్దూ యుపి పాఠశాలలోని ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు పంపకుండా చూడాలని కోరారు.

మార్కాపురం చెరువులో సందడి చేస్తున్న నైజీరియా పక్షులు

నైజీరియా పక్షుల సందడి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణ సమీపంలోని చెరువులో నైజీరియా దేశానికి చెందిన పక్షులు గత మూడు రోజులుగా సందడి చేస్తున్నాయి. ఈ పక్షులు ఖండాంతరాలు దాటి రావడం ఇదే మొదటి సారి. దీంతో ప్రజలు వాటిని తిలకించేందుకు తరలివెళుతున్నారు. మూడు రోజులుగా మార్కాపురం చెరువులో పక్షులు తిష్ట వేశాయి. చెరువు నీటిలో తేలియాడుతున్నాయి. నీటిలోని చేపలను ఆహారంగా తీసుకుంటున్నాయి.

14న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - గిద్దలూరు : కేసుల పరిష్కారం కోసం వచ్చేనెల 14న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఓంకార్ తెలిపారు. లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, భార్య భర్తల కేసులు, వరకట్న నిషేధ కేసులు, చెక్ బౌన్స్, బ్యాంకుల ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించు కోవచ్చునని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పంచాయతీలకు

నోడల్ అధికారుల నియామకం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మాట్లాడుతున్న ఎపిఒ

మండల పరిధిలోని గ్రామాల్లో ఈనెల 23న ఉపాధి హామీ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎపిఒ కందుల శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని 19 పంచాయతీలలో 2024-2025 ఆర్థిక సంవత్సరానికి పనుల ప్రణాళిక తయారు చేయడం, చేపట్టాల్సిన పనుల అంచనా వ్యయం తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధి పనులకు 19 పంచాయతీలకు నోడల్ అధికారులను నియ మించినట్లు చెప్పారు. చాపలమడుగు పంచాయతీకి తహశీల్దారు నయీమ్ అహ్మద్, గంగవరం పంచాయతీకి నాయుడుపాలెం పశువైద్యాధికారి ప్రవల్లిక బాయి, గారపెంటకు ఎంపిడిఒ కార్యాలయ ఎఒ మరియదాసు, ఇసుక త్రిపురవరానికి ఎంఇఒ-1శామ్యూల్ జాన్, కవలకుంట్లకు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ నరసింహస్వామి, కొమరోలుకు ఎంఇఒ- 2 ఇందిరా ప్రసాద్, మల్లపాలెంకు పంచాయితీ రాజ్ ఎఇ టి. నాగప్ప, మానేపల్లికి డిప్యూటీ తహశీల్దారు కిరణ్, మర్రి వేములకు ఇఒఆర్‌డి కె.శరత్ బాబు, ముటుకులకు ముటు కుల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్, నరజాముల తండాకు ఇఒఆర్‌డి కె.శరత్ బాబు, నాయుడు పాలెంకు ఐకెపి ఎంపిఎం వెంకటయ్య, పెద్దపీర్‌సికి పుల్లలచెరువు పశువైద్యాధికారి డాక్టర్ నాగులమీరా, పిడికిటివానిపల్లికి ఉపాధిహామీ ఎపిఒ శ్రీనివాసరెడ్డి, పుల్లలచెరువుకు ఎంపిడిఒ కార్యాలయ ఎఒ మరియదాసు, రాచకొండకు ఎంఆర్‌సి కె. శామ్యూల్, శతకొడుకు ఎపిడిఒ కార్యాలయ సీనియర్ సహాయకులు బాబు, సుద్దకురవ తాండాకు ఎఒ నిర్మలాదేవి, యండ్రపల్లికి గృహ నిర్మాణ శాఖ ఎఇ జాన్ సుందర్‌ను ఉపాధి హామీ నోడల్ అధికారులుగా నియమించినట్లు ఎపిఒ తెలిపారు.

నిందితులను ఉరి తీయాలని ర్యాలీ

ప్రజాశక్తి-మార్కాపురం

కోల్‌కత్తాలో జూనియర్ డాక్టర్‌ను హత్య చేసిన నిందితులను బహిరంగంగా ఉరి తీయాలని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. నిందితులను ఉరి తీయాలని కోరుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మైనార్టీ హక్కుల పరిరోణ సమితి మద్దతుగా పాల్గొంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేరూరి రమేష్, షేక్ కాశింవలి, షేక్ హుస్సేన్, షేక్ తాజ్ హుస్సేన్, డి.కాశిం, నిశనం పాపయ్య, షేక్ మస్తాన్, షేక్ గోరె మస్తాన్, షేక్ కరీం, షేక్ రషీద్, టిడిపి పట్టణ నాయకులు ఎం.షాకీర్, ఎం.జాబీర్, హఫీజ్, షేక్ సాధిక్‌సాబ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

వరినాట్లు వేస్తున్న విద్యార్థులు

విద్యార్థులకు వరినాట్లపై అవగాహన

ప్రజాశక్తి - వేమూరు

చుండూరు మండలం యడ్లపల్లిలోని ఆలపాటి వెంకట రామయ్య జెడ్‌పి ఉన్నత పాఠశాల 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు వరి నాట్లపై అవగాహన కల్పించారు. హెచ్ఎం కె శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ పాఠశాల్లో 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు తమ పాఠశాల అగ్రికల్చర్ ఒకేషనల్ ట్రేడ్ కొనసాగుతుందని తెలిపారు. దీనిలో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలనకు విద్యార్థులను గురువారం తీసుకెళ్లినట్లు తెలిపారు. వ్యవసాయ శిక్షణ ఉపాధ్యాయులు పి జాన్ వెస్లీ ఆధ్వర్యంలో వరి నాట్లు వేయడం, వరి నారు పీకడం గురించి విద్యార్థులకు తెలిపారు. ఎడ్లపల్లి గ్రామస్తులు ఆలపాటి ఉదయ శంకర్ పొలంలో విద్యార్థుల చేత ఆ పనులు చేయించారు. ఫీల్డ్ విజిట్ ద్వారా విద్యార్థులకు వ్యవసాయ పనులపై అవగాహన కలుగుతుందని హెచ్ఎం శ్రీనివాసరావు తెలిపారు. పాఠశాలలో అగ్రికల్చర్ ఒకేషనల్ ట్రేడ్, ఎలక్ట్రానిక్స్, ఒకేషనల్ ట్రేడ్లు కొనసాగిస్తున్నామని తెలిపారు. వీటి ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.

నిరసన ర్యాలీలో పాల్గొన్న ప్రజా సంఘాలు

నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కలకత్తా ఆర్‌జి కార్ జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్యను నిరసిస్తూ స్థానిక రథం సెంటర్లో సిఐటియు, ప్రజా సంఘాలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్షురాలు రమాదేవి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి మనోజ్ కుమార్ మాట్లాడుతూ జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం ఘటనకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నిందితులను అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. డాక్టర్లకే భద్రత లేకుంటే సాధారణ ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. దేశంలో ఏదో ఒకచోట ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. మహిళపై అత్యాచారాలు, హత్యల ఘటనలపై కఠిన చట్టాలు చేసి కోర్టు ద్వారా విచారణ జరిపి వెంటనే శిక్ష వేసినప్పుడు మాత్రమే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని అన్నారు. మహిళలకి రక్షణ చట్టాలు ప్రతిష్టంగా అమలు చేయాలని కోరారు. హత్యాచారాలు, హత్యలు జరిగితే భవిష్యత్తులో కనీస వైద్యానికి సంబంధించి విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చదువుకునేందుకు భయభ్రాంతులకు గురవుతారని, దీనిపైన ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి అన్యాయం చేయాలని కోరారు. విద్యార్థినికి న్యాయం చేయాలని కోరారు. ఇకమీదట ఇలాంటి అత్యాచారాలు జరగకుండా చూడాలని కోరారు. పని ప్రదేశాల్లో మహిళల రక్షణ కోసం వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ మోమిత హత్య ఘటనపై కళాశాల ప్రిన్సిపాల్ పట్ల ఉదాసీనంగా వ్యవహరించిన ప్రభుత్వ తీరును ఖండించారు. సిబిఐ కేసు విచారణను పటిష్టపర్చి నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని, లేని పక్షంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున జూనియర్ డాక్టర్లు చేస్తున్న ఆందోళనకు ప్రజా ఆందోళన తోడవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు మురుగుడు సత్యనారాయణ, నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, గోపాల్, యుటిఎఫ్ అధ్యక్షులు వి సురేష్, నాయకులు పున్నారావు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు చెల్లమ్మ, మమత, రత్నకుమారి, వరలక్ష్మి, జాన్ సునీత, దుర్గ పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - అద్దంకి

పద్మ విభూషణ్, మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు చిరంజీవి యువత ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కిరణ్, గవిని రమేష్, చిరంజీవి అభిమాన సంఘం నాయకులు షేక్ కరిముల్లా, భీమవరపు ప్రసాద్, దిలీప్, నాగుర్, శివ, రఫీ, పాంటింగ్, అల్లాబక్షు, సుభాని, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

నగరం : మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన మండల అధ్యక్షులు గోపరాజు ఉదయ్ కృష్ణ, తెలుగుదేశం మండల అధ్యక్షులు చింతల సుబ్బారావు, ఈదుపల్లి చిరంజీవి వీరాభిమాని చింతల శ్రీనివాసరావుతో పాటు జనసేన, తెలుగుదేశం నాయకులు, చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు. చిరంజీవి సమాజసేవ, సినీ రంగానికి చేసిన విశేష సేవలను కొనియాడారు. అనంతరం అభిమానులు ఉత్సాహంగా స్వీట్‌ల, కేకులు పంపిణీ చేశారు.

అద్దంకిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

నగరంలో చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు

డయేరియాను అంతం చేసేందుకు కృషి

జల్ జీవన్ మిషన్ జిల్లా కో-ఆర్డినేటర్ పి తేజ్ సంగీత్

ప్రజాశక్తి - రేపల్లె

జల్ జీవన్ మిషన్, గుంటూరు డిపిఎంయు ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పేటేరు జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం సిహెచ్ బాబూజీ అధ్యక్షతన డయేరియాపై అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. జిల్లా కో-ఆర్డినేటర్ పి తేజ్ సంగీత్ మాట్లాడుతూ నీరూ వృధా చెయ్య రాదని చెప్పారు. సంరక్షించే బాధ్యత అందరిదని అన్నారు. ప్రతిరోజు గోరు వెచ్చని నీటిని తాగడం ద్వారా జీర్ణ క్రియ బాగా పనిచేస్తుందని తెలిపారు. సురక్షితమైన త్రాగునీరు, పౌష్టిక ఆహారం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డయేరియా వంటి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడొచ్చన్నారు. సిహెచ్‌ఓలు సుజీవని రాణి, లావణ్య ఈ అతిసారా వ్యాధి వచ్చినప్పుడు ఓఆర్ఎస్ ద్రావణంను తీసుకోవాలని చెప్పారు. వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని తెలిపారు. ఎఎన్ఎం సిరోమణి, మండల కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి వ్యక్తిగత, పరిసరల శుభ్రతపై అవగాహన కలిపించారు. అంగన్‌వాడీ టీచర్, ఆశా కార్యకర్త విద్యార్థులకు ఏడు విధాలైన హ్యాండ్ వాష్ మార్గాలను ప్రయోగాత్మకంగా చేసి చూపించి విద్యార్థులతో చేయించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తేజస్విని, కృష్ణవేణి నీటి పరీక్షల గురించి విద్యార్థులకు వివరించారు. హెచ్ఎం సిహెచ్ బాబూజి మాట్లాడుతూ డయేరియా వంటి సీజనల్ వ్యాధులు రాకుండా విద్యార్థులను ఎప్పటికప్పుడు చైతన్యం చేస్తున్నామని తెలిపారు. మానసిక వికాసానికి, శారీరక వ్యయమాలు అవసరమని అన్నారు. యోగా, ధ్యానం చెయ్యాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కాచి చల్లార్చిన నీరు తాగాలని, డయేరియాని అంతం చేయడమే తమ పంతం అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సమన్వయకర్త, ఆశలు, అంగన్‌వాడి టీచర్లు, వైద్య ఆరోగ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలి నిర్వహిస్తున్న విద్యార్థులు

కారంచేడు : డయేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రభుత్వ వైద్యశాల సివిల్ సర్జన్ డాక్టర్ జి సురేష్ తెలిపారు. వ్యాధి నివారణకు తమ వైద్యశాలలో అన్ని వసతులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఆహారం తినేటప్పుడు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, త్రాగే నీటిని వేడి చేసుకుని తాగడం వంటి అలవాట్లు చేసుకోవడం వల్ల డయేరియా వ్యాధి బారిన పడకుండా ఉండొచ్చని అన్నారు. అధిక నీళ్ల విరోచనాలు అవుతుంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.

వసతి గృహ విద్యార్థులకు తప్పని కష్టాలు

వసతి గృహంలో తలుపుల్లేని మరుగుదొడ్లు

ప్రజాశక్తి - సంతమాగులూరు

స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం అధ్వానంగా మారింది. వసతి గృహాన్ని 20ఏళ్ల క్రితం నూతన భవనంలోకి మార్చారు. ప్రస్తుతం 40 మంది విద్యార్థులు దూర ప్రాంతాల నుండి వచ్చి చేరారు. వసతి గృహంలోని మరుగుదొడ్లకు తలుపులు లేక, ఉన్నవి విరిగిపోయి శిథిలావస్థకు చేరాయి. విద్యార్థులు రాత్రుల్లో నివసించు గదులకు తలుపులు, కిటికీలు పూర్తిగా ఊడిపోయాయి. విద్యుత్ స్విచ్ బోర్డులు లేక వైర్లు వేలాడుతున్నాయి. గదుల్లోని సీలింగ్ ఫ్యాన్లు విరిగిపోయి మూలన పడ్డాయి. రెండేళ్లుగా బోరింగ్ మోటర్ చెడిపోయింది. రిపేరుకు నోచుకోక మూలన పడింది. దీంతో త్రాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శిథిలావస్థకు చేరిన చేతి బోరింగు నీరే దిక్కయింది. వసతుల లేమితో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు. వసతి గృహంలో వార్డెన్ మున్నంగి నాగేశ్వరరావు, కామాటిగా చెన్నుపల్లి కనకదుర్గ, ఔట్ సోర్సింగ్‌లో వాచ్ మెన్‌గా పని చేస్తున్న రవి, వంట మాస్టర్‌గా నాగరాజు పనిచేస్తున్నారు. వంట మాస్టర్ నాగరాజు ఇటీవల పనిలో లేడు. వాచ్ మెన్ రవి వంట చేస్తున్నాడు. వసతి గృహంలోని సమస్యలను ఉన్నతాధికారులకు చెప్పినా స్పందించడం లేదని విద్యార్థులు, సిబ్బంది చెబుతున్నారు. ఇప్పటికైనా వసతి గృహంలోని సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

పనిచేయని ఫ్యాన్లు

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రక్త దానం చేస్తున్న సీతారామయ్య

ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న ప్రతి వ్యక్తి దేవునితో సమానమని జనసేన ఇన్‌చార్జి ఊసా రాజేష్ అన్నారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా పలువురు జనసేన నేతలు గురువారం రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. రాజేష్ ఆధ్వర్యంలో జనసేన మండలం ఉపాధ్యక్షులు దాది సీతారామయ్య 18వ సారి రక్త దానం చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ నిత్యం అనేక మంది ఆరోగ్య రీత్యా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అటువంటి రక్తహీనత కలిగిన వారికి చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ఆదుకోవడం అభినందనియం అన్నారు. ప్రతి ఒక్కరూ ఏడాదికి ఒక్క సారైన రక్త దానం చేసి ఆపదలో ఉన్నవారికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో జనసేనా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎడిఎ శ్రీనివాసరావు

మినుమును కాపాడుకునేందుకు రైతులు కృషి చేయాలి

ప్రజాశక్తి - పంగులూరు

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రభావం వల్ల మినుము పంట బెట్టకు వచ్చి వడలిపోతుందని, ఈ పరిస్థితుల్లో పైరును కాపాడుకునేందుకు రైతులు కృషి చేయాలని మార్టూరు ఎడిఎ కెవి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ముప్పవరం గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద ఈ పంట నమోదుపై, పంటలసాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఎడిఎ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సాగు చేసిన మినుము పంట అక్కడక్కడ వడలిపోయి కనిపిస్తుందని అన్నారు. ఈ బెట్ట పరిస్థితుల నుండి పంటను కాపాడుకునేందుకు లీటర్ నీటికి 2గ్రాములు చొప్పున యూరియా కలిపి 2రోజుల వ్యవధిలో పంటపై పిచికారి చేస్తే పంటను కొంతవరకు కాపాడుకోవచ్చని తెలిపారు. ఎఒ డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులు సాగు చేసిన అన్ని పంటలు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట నమోదు వలన కలిగే ఉపయోగాల గురించి తెలిపారు.

పొలంబడిలో పాల్గొన్న అధికారులు, రైతులు

వేమూరు : మండలంలోని కుచ్చెళ్ళపాడులో జిఎపి పొలంబడి గురువారం నిర్వహించారు. ఎఒ చందవోలు సునీత మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగు మందులు అవసరానికి తగిన విధంగా వాడుతూ ఆరోగ్యాకరమైన పంటను పండించాలని తెలిపారు. అవసరానికి మించి ఎరువులు వాడడం వలన భూమి చౌడు బారుతుందని అన్నారు. దిగుబడి కూడా తగ్గిపోతుందన్నారు. మట్టి పరీక్షలు చేయించి దాని ప్రకారం ఎరువులు వాడాలని చెప్పారు. విత్తనశుద్ధి చేసిన విత్తనాలు వాడడం వలన పంట తొలి రోజుల్లో చీడపీడలు ఆశించ కుండా కాపాడుకోవచ్చని అన్నారు. పొలంబడి రైతులకు బ్యాలెట్ బాక్స్ పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. పకృతి వ్యవసాయానికి సంబంధించిన నీమస్త్రం, బీజామృతం లాభాలను వివరించారు.

ట్రాక్టర్, ఆటో ఢీ..

ప్రజాశక్తి - అద్దంకి

ఆటో డ్రైవర్ మల్లికార్జున

అతివేగంతో ట్రాక్టర్ - నాలుగు చక్రాల ఆటో ఎదురెదురుగా ఢీ కొన్న ఘటనలో ఆటో డ్రైవర్ మల్లి ఖార్జున అక్కడ కక్కడే మృతి చెందిన ఘటన గురువారం వేకువ జామున అద్దంకి - శంకరాపురం రోడ్డు సమీపంలో పెట్రోల్ బంకులు వద్ద జరిగింది. ముండ్లమూరు మండలం ఈదర, భీమవరం నుండి రైతులు పొగాకు చెక్కులను ట్రాక్టర్లో లోడు చేసుకుని అద్దంకి వైపు వస్తున్న క్రమంలో తెనాలి నుండి నాలుగు చక్రాల ఆటోతో బద్వేల్ వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో ఆటో డ్రైవర్ మల్లికార్జున (35) అక్కడకక్కడే మృతి చెందారు. ట్రాక్టర్‌లో ఉన్న ముగ్గురిలో ఇద్దరికి గాయాలు కాగా, ఆటోలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించడంతో క్షతగాత్రులను ఒకరిని నరసరావుపేట వైద్యశాలకు తరలించారు. మరో ముగ్గురిని ఒంగోలు వైద్యశాలకు తరలించారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఫిజియోథెరపీ సైకిల్ పరిశీలిస్తున్న అధికారులు

వికలాంగ పిల్లలను భవిత కేంద్రానికి రప్పించాలి

ప్రజాశక్తి - పంగులూరు

దివ్యాంగ పిల్లలందరినీ విధిగా పాఠశాలలకు రప్పించాలని జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ ఎం జోష్నా తల్లి, దండ్రులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక భవిత సెంటర్‌ను గురువారం ఆమె సందర్శించారు. ఫిజియోథెరపీలో విద్యార్థులు, తల్లి, దండ్రులు, గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. నూరు శాతం అంగవైకల్యం కలిగి, మండలంలో ఉండే ప్రియాంక పిల్లలకు వికలాంగ పెన్షన్ కింద రూ.15వేలు వచ్చే విధంగా తమకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. భవిత సెంటర్లలో జరిగే శిక్షణ ద్వారా దివ్యాంగ పిల్లల్లో జరిగే అభివృద్ధిని తల్లి, దండ్రులు గమనించారని కోరారు. ఫిజియోథెరపిస్ట్ ఎం ఇందిరా ప్రియదర్శిని తమ స్నేహితులు డాక్టర్ కర్నాటి అజయ్ కృష్ణ తన తల్లి జ్ఞాపకార్థం కవిత సెంటర్‌కు రూ.15వేల విలువచేసే యారో పిట్ ఫిజియోథెరపీ సైకిల్‌ను, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ బాపనపల్లి నాగరాజు రూ.10వేల విలువచేసే ఇనుప బీరువాను ఎంఇఒ జి వీరాంజనేయులు చేతుల మీదుగా భవిత సెంటర్‌కు బహుకరించారు. కార్యక్రమంలో దివ్యాంగ పిల్లల జెడ్‌పి ఉన్నత పాఠశాల స్పెషల్ ఉపాధ్యాయులు డి భాస్కర మూర్తి, ఐఈఆర్పిలు పి యోహెూను, టి అరుణ, దివ్యాంగ పిల్లలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

24న ఇనాం భూములపై గ్రామసభ

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు సచివాలయం వద్ద మండలంలోని గోపాపురం ఎస్టేట్ ఈనాం భూములకు సంబంధించి ఈనెల 24న గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు కె రవిబాబు తెలిపారు. సభకు ప్రస్తుతం భూమిపై అనుభవ దారులుగా ఉన్న రైతులు వారి వద్ద ఉన్న దస్తావేజులతో ఉదయం 10గంటలకు హాజరు కావాలన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈనాం భూముల విషయంపై సత్వర పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారని అన్నారు. దీంతో ఈనాం భూములు సాగు చేసుకుంటున్న రైతులు దశాబ్దాల నాటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గ్రామ సభకు రైతులు హాజరు కావాలని కోరారు.

వరిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి - నగరం

మండలంలోని అద్దంకివారిపాలెంలో వేమూరు ఎడిఎ రమేష్ బాబు రైతు సేవా కేంద్రం సందర్శించి పోలంబడి నిర్వహించారు. విఎఎలతో కలిసి వరి నాట్లు వేసిన పోలలాను గురువారం పరిశీలించారు. పోషకాల మోతాదు, కాలపరిమితి, నేల స్వభావం, భూసారం, రుతువు, మొక్కల సాంద్రత, పద్ధతులను బట్టి మారుతుంది. నత్రజని కాంప్లెక్స్, యూరియా రూపంలో వాడవచ్చని తెలిపారు. నత్రజని మూడు సమభాగాలుగా చేసి నాటుకు ముందు దమ్ములో, దుబ్బు చేసే సమయంలో అంకురం దశలో బురద పదునులో మాత్రమే సమానంగా వెదజల్లి 36 నుండి 48 గంటల తర్వాత పలుచగా నీరు పెట్టాలని తెలిపారు. 50కిలోల యూరియాకి 10కిలోల వేప పిండి లేక 250కిలోల తేమ కలిగిన మట్టిని కలిపి రెండు రోజులు నిల్వ ఉంచి వెదజల్లితే నత్రజని వినియోగం పెరుగుతుందని తెలిపారు. భాస్వరం ఎరువులు దమ్ములోనే వెయ్యాలని చెప్పారు. పొటాష్ ఎరువులను రేగడి నేలల్లో ఆఖరి దమ్ములో పూర్తిగా ఒకేసారి వేయాలని చెప్పారు. తేలిక భూముల్లో ఆఖరి దమ్ములో సగం అంకురం ఏర్పడే దశలో మిగతా సగాన్ని వెయ్యాలని అన్నారు. కాంప్లెక్స్ ఎరువులతోపాటు దుబ్బు చేసే సమయంలో, అంకరం ఏర్పడే దశలో వేయకూడదని చెప్పారు. దమ్ములో వేయటం మంచిదని అన్నారు. నాట్లు వేసేటప్పుడు నీరు పల్చగా ఉండాలని సూచించారు. ఎండలు ఎక్కువగా ఉంటే నాట్లు వేసిన వెంటనే ఐదు సెంటీమీటర్ల వరకు నీరు నిలవ కట్టాలని చెప్పారు. మొన తిరిగిన రోజు నుండి పైరు దుబ్బు చేయడం పూర్తి అయ్యేవరకు పొలంలో పలుచగా అంటే

రైతులతో మాట్లాడుతున్న ఎడిఎ రమేష్‌బాబు

రెండు నుంచి మూడు సెంటీమీటర్ల నీరు ఉండాలని అన్నారు. ఎక్కువ నీరు ఉంటే పైరు బాగా దుబ్బు చేయదని, చిరు పొట్ట దశ నుండి గింజ గట్టి పడే దశ వరకు ఐదు సెంటీమీటర్ల లోతు వరకు నీరు ఉండాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అందించే ప్రతి పథకం అర్హులైన ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేలా రైతులందరికి రైతు సేవా కేంద్రాల్లో ఈ పంట నమోదు ప్రతి ఒక్క రైతుకు నమోదు చేయాల్సిందిగా పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈకెవైసీ ఖచ్చితంగా చేసుకోవాలని తెలిపారు. పంట సాగు దారులు తమ పంటలను మీ పోలం వున్న గ్రామంలో వున్న రైతు సేవా కేంద్రం నందు పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. దీనివలన పంట నష్టం జరిగినప్పుడు ఇన్సూరెన్స్, పంట అమ్ముకోవడానికి, సున్నవడ్డీ పంట రుణాలు అందుతాయని తెలిపారు. ఎఇఒ కె నాగ శ్రీనివాసరావు, విఎఎ కె వంశీకృష్ణ, కె నాగవీర వరప్రసాద్, విచారపు వీరయ్య, దూలిపూడి తెలుగుదేశం నాయకులు చిరకాల చలమయ్య పాల్గొన్నారు.

మెరుగైన సోలార్ విద్యుత్తు అందిస్తాం

ప్రజాశక్తి - ముండ్లమూరు

రైతులకు మెరుగైన సోలార్ విద్యుత్ అందజేస్తామని ఎపిసిపిడిసిఎల్ సిజిఎం డి సుబ్బారావు అన్నారు. మండలంలోని శంకరాపురంలోని విద్యుత్తు సబ్ స్టేషన్‌ను ఆయన గురువారం సందర్శించారు. సబ్ స్టేషన్ పరిధిలో ఎన్ని ఫ్లేటర్లు ఉన్నాయని, రైతులకు విద్యుత్తు సరఫరా అందుతున్న తీరు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్‌ను రైతులకు అందజేయడానికి ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో మొట్ట మొదటిగా ప్రకాశం జిల్లాని ఎంపిక చేసినట్లు తెలిపారు. అందులో ముండ్లమూరు మండలాన్ని యూనిట్‌గా తీసుకొని ప్లాంటు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడతామని అన్నారు. జిల్లాలో 3 చోట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి 1200 ఎకరాల పొలం అవసరం అవుతుందని తెలిపారు. రైతుల పొలానికి ఎకరానికి రూ.30వేలు ఏడాదికి చెల్లించనున్నట్లు తెలిపారు. 25ఏళ్ల కౌలుకు ఇచ్చి

రైతులతో మాట్లాడుతున్న ఎపిసిపిడిసిఎల్ సిజిఎం

విధంగా ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు తెలిపారు. రెండేళ్లకు ఓసారి ఐదు శాతం కౌలు పెంచనున్నట్లు తెలిపారు. శంకరాపురంలో కౌలుకి ఇచ్చే రైతులతో మాట్లాడి పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఇ ఎంవివి సత్యనారాయణ, జిల్లా నోడల్ అధికారి కృష్ణకాంత్, డిఈ ఎస్‌కె కరీం, ఎడిఈ కె పిచ్చయ్య, ఎల్ఐ సాంబయ్య, ఎల్ఎం ఆంజనేయులు, టిడిపి మండల అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మారెళ్ళ మాజీ ఎంపిటిసి సుంకర రాఘవరెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీకి ట్రాక్టర్లు కొనుగోలు చేయలేదు: కార్యదర్శి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు గ్రామ పంచాయతీకి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎలాంటి ట్రాక్టర్లను కొనుగోలు చేయలేదని పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ నుండి ట్రాక్టర్లు కొనుగోలు చేసినట్లుగా నోటీసులు జారీ అయిన మాట వాస్తవమేనని అన్నారు. 2018లో గుంటూరు జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార సంఘం ప్రభుత్వ రాయితీపై పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు రెండు ట్రాక్టర్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పంచాయతీలో లైసెన్సులు అర్హత లేని కారణంగా పంచాయతీ బయటి వారికి ప్రతిపాదనలు పంపిన నేపథ్యంలో ప్రభుత్వం రుణ ప్రాతిపదికన లబ్ధిదారులకు ట్రాక్టర్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆ లబ్ధిదారులను విచారించగా అప్పట్లో దరఖాస్తు చేసుకున్న విషయం వాస్తవమని తేలినట్లు వివరించారు. దీనికి సంబంధించిన బాకీలను లబ్ధిదారుల స్వయంగా చెల్లిస్తామని, పంచాయతీకి ఎలాంటి సంబంధం లేదని ఎస్సీ కార్పొరేషన్‌కు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చినట్లు చెప్పారు. ట్రాక్టర్ల విషయంలో పంచాయతీ రికార్డులు పరిశీలించినట్లు తెలిపారు. పంచాయతీ నిధులు ఎక్కడా చెల్లించినట్లు నమోదు కాలేదని తెలిపారు. దీనిలో ఎలాంటి దుర్వినియోగం జరగలేదని తెలిపారు. ఈ మేరకు తగిన నివేదికలను ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిపారు. పారిశుధ్య కార్మికులుగా పనిచేసే వారికి మాత్రమే ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరు చేస్తామని చెప్పడంతో దీనిపై అప్పట్లో పంచాయితీ తీర్మానాన్ని అందించాలని ఎస్సీ కార్పొరేషన్ కోరడంతో తీర్మానం చేసి పంపించారే తప్ప దీనిలో ఎలాంటి చెల్లింపులు పంచాయతీ నుండి జరగలేదన్నారు. ట్రాక్టర్ల కొనుగోలులో పంచాయితీ నిధులు స్వాహా చేసినట్లుగా వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు.

24న మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం ఈ నెల 24న ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఒ తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవన శాఖ, త్రాగునీటి పథకాలపై సమీక్ష చేయనున్నట్లు తెలిపారు. వీటితోపాటు మరో 18 అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా శాఖల సమాచారంతో అధికారులు హాజరు కావాలని తెలిపారు. ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

మహిళలను పరామర్శిస్తున్న నాయకులు

గాయపడ్డ మహిళకు నేతల పరామర్శ

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని కామేపల్లి బలరాం కాలనీకి చెందిన మహిళలు తన్నీరు అచ్చమ్మ, అవంతి, ఒంటిపులి వెంకట లక్ష్మి, తన్నీరు కోటేశ్వరరావుపై దాడి చేసి గాయపర్చిన అదే గ్రామానికి చెందిన పెత్తందారులైన దాసరి గోపి, దాసరి శ్రీను, దాసరి పుష్పాలుపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు రక్షణ కల్పించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె కృష్ణ డిమాండ్ చేశారు. నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత మహిళను ఆసుపత్రిలో గురువారం పరామర్శించారు. తన్నీరు అచ్చమ్మ, దాసరి పుష్పాలు వద్ద అప్పుగా తీసుకున్న రుణం చెల్లించినప్పటికీ ఇంకా ఇవ్వాలని పుష్పాలు ఆమె కొడుకులు అచ్చమ్మ ఇంటిపై దాడి చేసి అచ్చమ్మను ఆమె కుటుంబ సభ్యులను కాళ్లతో తన్ని, చేతులతో కొట్టి గాయపర్చడం హేయమైన చర్య అన్నారు. కెవిపిఎస్ నాయకులు ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - మేదరమెట్ల

అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న యువకుడు

మండలంలోని దైవాలరావూరుకు చెందిన లింగ పవన్ (32) గురువారం ఉదయం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లోని వేప చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్య కారణాలను తెలుపుతూ లెటర్ వ్రాస్తూ తన చావుకు ఎవరు కారణం కాదని, అప్పుల బాధ బరాయించలేకనే ఆత్మహత్య చేసుకుంటున్నానని వివరంగా వ్రాసిన లెటర్‌ను సీఐ చదివి వినిపించారు. మృతుడు మద్రాసులోని ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అతని సమస్యల మీద బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతునికి వివాహం కాలేదు. కొరిసపాడు ఎస్ఐ బి సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

దాడులను ఖండించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండించాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు కోరారు. స్థానిక సాయిబాబా మందిరలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశంలో వివిధ అంశాలు చర్చించారు. ప్రతి మండలంలో ఉపాధ్యాయ సంఘ సమావేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. బంగ్లాదేశ్లో జరుగుతున్న మారణకాండకు నిరసన చేపట్టి బాధితులకు సంఘీభావం తెలపాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి పూర్ణ ప్రసాద్, కలగా శ్రీనివాసరావు, ఉమా మహేశ్వరరావు, రంగనాథ్, ఎన్ఎస్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రావూరి సత్యనారాయణ మూర్తి, చంద్ర కిషోర్, రాజేష్, చిదంబరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

హార్టికల్చర్ కేంద్రంగా పశ్చిమ ప్రకాశం

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాను, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతాన్ని హార్టికల్చర్ కేంద్రంగా మార్చడానికి ప్ర త్యేక దష్టి పెట్టాలని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా తెలిపారు. ఆ దిశగా మండలాల వారీగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రకాశం భవనంలో హార్టీ కల్చర్, మైక్రో ఇరిగేషన్ శాఖలపై గురువారం ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. జిల్లాలో సాగవుతున్న ఉద్యాన పంటల విస్తీర్ణం, వాటి విస్తీర్ణాన్ని పెంచేందుకు ఉన్న అవకాశాలు, రైతులకు సబ్సిడీపై ఇస్తున్న పరికరాలు, పథకాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు కలెక్టర్ వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ సాగులో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించేలా రైతులకు అవసరమైన సూచనలు, సాంకేతిక సలహాలు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి అధికారులు ఇచ్చేలా చూడాలని ఆదేశించారు. వచ్చే ఐదేళ్లలో ఉద్యాన పంటల సాగులో ప్రకాశం జిల్లా ఏవిధంగా ముందడుగు వేయాలో ఈ నెలాఖరు నాటికి ప్రణాళికలు రూపొందించి తనకు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన అధికారి వై. గోపీచంద్, ఎపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ పివి.రమణ, ఎంహెచ్ఒలు, ఎంఐఒలు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల భద్రతకు చర్యలు

- అంతర్గత సమస్యల పరిష్కారం కోసం జెఎసి
- వైద్య కళాశాల ప్రిన్సిపల్, సూపరింటెండెంట్ వెల్లడి
- జూనియర్ వైద్యుల ప్రతినిధులతో సమావేశం

మాట్లాడుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏడు కొండలరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జూనియర్ డాక్టర్లు, వైద్యులు, విద్యార్థుల భద్రతకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని, జూడాల నుంచి వచ్చిన అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుంటామని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. ఏడుకొండలరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జి. దుర్గా దేవి తెలిపారు. కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలిపై చోటు చేసుకున్న ఘటనకు నిరసనగా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్‌లో జూనియర్ డాక్టర్ల ప్రతినిధులతో గురువారం సమావేశమయ్యారు. జూడాలు ఇచ్చిన పలు ప్రతిపాదనలపై చర్చించారు. సెక్యూరిటీ పాయింట్స్, హాస్టల్స్ వద్ద భద్రత , లైటింగ్, డ్యూటీ ప్రదేశంలో సౌకర్యాలు, భద్రతపై పలు సూచనలు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్, జిజిహెచ్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ సెక్యూరిటీని కోరిన ప్రదేశంలో పెడతామని తెలిపారు. పూర్తి స్థాయి లైటింగ్ ఉండే విధంగా సోలార్ లైట్స్ భిగిస్తామని తెలిపారు. డ్యూటీ చేసే ప్రదేశంలో వేరు వేరు విశ్రాంతి గదులు, బయట వ్యక్తులను నియంత్రించేందుకు గర్ల్స్ హాస్టల్ సమీపంలో గేట్స్ పెట్టాలని నిర్ణయించామన్నారు. పానిక్ బటన్ హాస్టల్, పని ప్రదేశంలో ఏర్పాటు చేయాలని జూనియర్ డాక్టర్లు కోరగా అందుకు అనుగుణంగా సాంకేతిక అంశాలు పరిశీలిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల కోసం చూడకుండా ఎప్పటికప్పుడు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. అంతర్గత సమస్యల పరిష్కారం కోసం విభాగాధిపతులతో జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసి ఇతర సమస్యలు, వేధింపులు వంటి అంశాలను పరిష్కారం కోసం మరో ముందుగు వేస్తామని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్, డాక్టర్ ప్రభాకర్ రావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్, జిజిహెచ్ ఆర్ఎంఒ డాక్టర్ వి.చెంచయ్య, జూనియర్ డాక్టర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక విధానంపై

నూతన మార్గదర్శకాలు జారీ..

జిల్లా కలెక్టర్ వెంకట మురళి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఉచిత ఇసుక విధానంలోని సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం నూతన మార్గదర్శకాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ఉచిత ఇసుక విధానం పై కలెక్టరేట్‌లో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక కావాల్సిన ప్రజలు గ్రామ సచివాలయానికి వెళ్లి కేవలం కూలి, రవాణా ధర చెల్లిస్తే సరిపోతుందన్నారు. సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్‌కి ఆధార్ మొబైల్ నెంబరు, ఇసుక చేర వేయాల్సిన గమ్యస్థానం, చిరునామా చెప్పితే ధరను తెలియపరుస్తారన్నారు. ప్రజలందరికీ ఇసుక అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇసుక లభ్యతపై వెబ్‌సైట్ చూడవచ్చునని తెలిపారు. ఇతర ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18004256032 నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. తద్వారా అక్రమాలు అరికట్టవచ్చునని తెలిపారు. 15 కిలోమీటర్ల పరిధిలో ఇసుక తరలించడానికి రవాణా ధరలను నిర్ణయించామన్నారు. 16 నుంచి 30 కిలోమీటర్ల దూరానికి ఓ ధర, 31 నుంచి 45 కిలోమీటర్ల దూరానికి ఓ ధర, మరో 46 నుంచి 60 కిలోమీటర్ల దూరానికి ఓ ధర నిర్ణయించినట్లు తెలిపారు. ఇసుక రవాణా చేసేందులు ట్రక్కులు, లారీలు ,ట్రాక్టర్లు 300 వాహనాలను గుర్తించినట్లు తెలిపారు. ఆ వాహనాలకు ఆన్‌లైన్‌లో నమోదు చేసి యునిక్ ఐడి నెంబర్ కేటాయిస్తామన్నారు. యునిక్ ఐడి ఉన్న వాహనాలను మాత్రమే ఇసుక రవాణాకు అనుమతిస్తామన్నారు. రేవుల వద్దకు అన్ని వాహనాలను అనుమతి ఇవ్వడం లేదనే అపోహాలు, ప్రచారాలకు పూర్తిగా అడ్డుకట్ట వేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అనమనమూరు గ్రామంలో 1,767 మెట్రిక్ టన్నుల ఇసుక లభ్యత ఉందన్నారు. అద్దంకి మండలం తిమ్మాయపాలెం వద్ద 4,971 మెట్రిక్ టన్నులు, మార్టూరు గ్రామంలో 630.45 మెట్రిక్ టన్నుల ఇసుక ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 7,368.45 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఇసుక రేవు నుంచి 15 కిలోమీటర్ల వరకూ ఆరు చక్రాలు వాహనంలో 10 టన్నులు ఇసుక రవాణా చేయడానికి రూ.2 వేల ధర నిర్ణయించామన్నారు.10 చక్రాలు వాహనంలో 18 టన్నుల ఇసుక రవాణా ధర రూ.3 వేలు, 12 చక్రాల వాహనంలో 21 టన్నులు ఇసుక రవాణా ధర రూ. 4 వేలు, ట్రాక్టర్‌లో 5 టన్నుల ఇసుక రవాణాకు ధర రూ.1,500 నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. అక్టోబర్ 15 నుంచి జిల్లాలోని ఐదు ఇసుక రేవులు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇసుక లభ్యత ఆధారంగా జిల్లాలోని ఆరు నియోజకవర్గ కేంద్రాల్లో ఇసుక స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేస్తామన్నారు. అక్రమంగా ఇసుక, బుసక త్రవ్వకాలు జరిపితే అక్రమ రవాణా దారులపై కఠిన తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇసుక అక్రమంగా తరలిస్తున్న వాహనాలపై ఆర్‌టిఒ, రెవెన్యూ ,మైన్స్ అధికారులు జరిమానాలు విధించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. గుంటూరు జిల్లాలోని కొల్లిపర ,మున్నంగి, గుండె మెడ, తల్లాయపాలెం, లింగాయపాలెం రేవుల వద్ద ఇసుక అధికంగా లభ్యమవుతుందన్నారు. ఇసుక కావలసినవారు ఆ ప్రాంతాల నుంచి తెచ్చుకోవచ్చునని తెలిపారు. ఎస్‌పి తుషార్ దూడి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే వాహన దారులు ఇసుక సరఫరా చేయాలన్నారు. అక్రమ తవ్వకాలు జరుగుతున్నట్టు సమాచారం ఇస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. సచివాలయంలో కూపన్ ఆధారంగా ఇసుక అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త బి.సుబ్బారావు ,ఆదనపు ఎస్‌సి విఠలేశ్వర రావు , మైన్స్ ఏడీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

కూలీలతో మాట్లాడుతున్న కృష్ణతేజ

ప్రజాశక్తి-టంగుటూరు

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ , డైరెక్టర్ విఆర్.కృష్ణ తేజ మండల పరిధిలోని సూరారెడ్డి పాలెంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడారు. రోజు వారీ కూలి రూ.300 కాగా రూ.231 మాత్రమే పొందుతున్న విషయం గురించి తెలుసుకున్నారు. సిబ్బంది తెలిపిన కొలతల ప్రకారం రూ.280 కూలి పొందేలా పనులు చేయాలని సూచించారు. ఈ పాటికే 90 రోజులు పనిచేశామని, 100 రోజులకు పైగా పని దినాలు కల్పించాలని కూలీలు కోరారు. గోకులం షెడ్‌ల నిర్మాణాలకు కోసం ఈ నెల 23న నిర్వహిస్తున్న గ్రామ సభలో తీర్మానం పొందాలన్నారు. నివేదిక తయారు చేయాలని ఎఒ,డిఇలకు సూచించారు. అనంతరం జయవరంలో ప్లాంట్ ఆఫ్ మదర్ పథకం ద్వారా రైతు పొలంలో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ మాధురి, డిపిఒ ఉషారాణి, వాటర్ షెడ్ అదనపు పీడీ వండర్‌మాన్, ఎంపిడిఒ రత్నజ్యోతి, ఎపిఒ సుభాషిణి, పిఆర్ ఎఇ కోటా శ్రీహరి, సూరారెడ్డిపాలెం సర్పంచి నర్రా శైలుషా, జయవరం సర్పంచి మల్లవరపు పేరమ్మ, ఉపాధి కూలీలు, రైతులు పాల్గొన్నారు.